



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 07 | బుధవారం 13 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 07 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 13 WEDNESDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00


## తీవ్ర ఉద్రిక్తతల నడుమ...

## ముగిసిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ పోలింగ్



అమరావతి: వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు మంగళవారం జరిగిన ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. పులివెందుల, ఒంటిమిట్ట మండలాల్లో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసింది. నిర్ణీత సమయానికి క్యూలైన్లలో నిలబడి ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. పులివెందులలో 15 పోలింగ్ కేంద్రాలు, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికే పులివెందులలో 71.36 శాతం, ఒంటిమిట్టలో 66.39 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ ఉప ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల్లోనూ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య గట్టి పోటీ కనిపించింది. పులివెందులలో టీడీపీ తరఫున బీటెక్ రవి అర్ధాంగి మారెడ్డి లతారెడ్డి, వైసీపీ తరఫున హేమంత్‌రెడ్డి ప్రధాన అభ్యర్థులుగా బరిలో నిలిచారు. ఒంటిమిట్టలో టీడీపీ నుంచి ముద్దు కృష్ణారెడ్డి, వైసీపీ నుంచి ఇరగం రెడ్డి పోటీ పడ్డారు. రెండు చోట్లా మొత్తం 11 మంది చొప్పున అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కాగా, ఒంటిమిట్టలో పోలింగ్ సందర్భంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోకి వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మేనమామ కె. రవీంద్రనాథ్ రెడ్డి తన అనుచరులతో కలిసి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వారు పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న బారికేడ్లు, కుర్చీలను తోసివేయడంతో అక్కడ గందరగోళం చెలరేగింది. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వైసీపీ నేతలను చెదరగొట్టి, పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.


# ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ

## ఎవరికి ఏ పదవి, లిస్టులో..!



అమరావతి: ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న నామినేటెడ్ పదవులను భర్తీ చేసింది. కూటమిలోని మూడు పార్టీలకు చెందిన నేతలకు రాష్ట్ర స్థాయి పదవుల ను కేటాయించింది. 31 పదవులు భర్తీ చేస్తూ లిస్ట్ విడుదల చేసారు. అందులో సామాజిక వర్గాల వారీగా ఎంపిక చేసారు. ఓసి - 6, బీసీ - 17, ఎస్సి - 4, ఎస్టీ - 1, మైనార్టీ - 2 చొప్పున పదవు లను కేటాయించారు. ప్రాంతీయ సమీకరణాలను పరిగణలోకి తీసుకున్నారు. తాజాగా విడుదల చేసిన లిస్టులో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కాస్ట్స్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఆకేపోగు ప్రభాకర్ - కొడుమూరు - టిడిపి నేతకు కేటాయించారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు - బల కొట్టయ్య - నందిగామ - బహుజన JAC నేతకు ఖరారు చేసారు. ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ - బ్రహ్మం చౌదరి - గురజాల - టిడిపి ని నియమించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్ - బుచ్చి రామ్ ప్రసాద్ - గుంటూరు వెస్ట్ - టిడిపికి చెందిన నేతకు దక్కింది. ఇక.. ఆంధ్రప్రదేశ్ ముదలియార్ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - సి. ఎస్. త్యాగరాజన్ - చిత్తూరు జిల్లా టీడీపీ నేతకు ఖరారు చేసారు. ఆంధ్రప్రదేశ్ బొందిలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - డి. విక్రమ్ సింగ్ - కర్నూలు జిల్లాకు చెందిన టీడీపీకి నేతకు ప్రకటించారు. అదే విధంగా హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ - దాసరి శ్రీనివాసులు - తిరుపతికి చెందిన బీజేపీ నేతకు ప్రకటించారు. ఆంధ్ర ప్రదేశ్ వడ్డీ అభివృద్ధి కార్పొరేషన్ - గుంటసల వెంకట లక్ష్మి - దెందులూరు - జెఎస్పి కి దక్కింది. ఆంధ్ర ప్రదేశ్ ఆరెకటిక / కటిక / ఆరే- సూర్యవంశీ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - హరికృష్ణరావు హనుమంతకరి - తాడిపత్రి - టిడిపి పేరు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - కమ్మరి పార్వతి - పాణ్యం- టిడిపికి దక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటి వక్కలిగ, వక్కలిగర, కుంచిటిగ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - లక్ష్మీనారాయణ - మడకశిర - టిడిపికి కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ నగరాలు సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - మరుపిల్ల తిరుమలేశ్వరరావు - విజయవాడ వెస్ట్ - టిడిపికి అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల - ఏకరి, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయనివారు, పాలెగారు, తోలగారి, కవలి సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - నాగేశ్వర నాయుడు కందూరి - రాయచోటీ - టిడిపి కి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్బాష / దుదేకుల కార్పొరేషన్ - నాగుల్ మీరా కాసునూరి - విజయవాడ వెస్ట్ - టిడిపికి దక్కింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురకుల, పొందర సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - నరసింహులు దామోదర - నరసన్నపేట - టిడిపికి అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ వికలాంగులు మరియు వృద్ధ పౌరుల సహాయ కార్పొరేషన్ - నారాయణ స్వామి - రాప్తాడు - టిడిపికి దక్కింది. ఆంధ్రప్రదేశ్ కనీస వేతన సలహా బోర్డు - పెళ్ళకూరు శ్రీనివాసులు రెడ్డి - కోవూరు - టిడిపికి ప్రకటించారు. మాంసం అభివృద్ధి కార్పొరేషన్ - ప్రకాశ్ నాయుడు - సింగనమల - టిడిపికి కేటాయించారు. తెలుగు మరియు సంస్కృత అకాడమీ - ఆర్. డి. విల్సన్ - నెల్లూరు సిటీ - బిజెపికి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ సగర / ఉప్పర సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - ఆర్. వెంకటరమణప్ప - పెనుకొండ - టిడిపికి కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ నాగవంశం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - రామనారాయణ రావు ఎరుబోతు- విజయవాడ సెంట్రల్ - టిడిపికి దక్కింది. ఇక.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాళింగ కోమటి/ కాళింగ వైశ్య సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - రమేష్ మొదలవలస- ఆమదాలవలస - టిడిపికి దక్కింది. సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ - రవి మందలపు- రాజమండ్రి సిటీ - టిడిపికి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక కార్పొరేషన్ - రెడ్డి అనంత కుమారి - కొత్తపేట- టిడిపికి దక్కింది. ఆంధ్రప్రదేశ్ బెస్తా సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ - (శ్రీధర్ బొమ్మన - సుల్లూరుపేట) - టిడిపికి కేటాయించారు. వీటితో పాటుగా ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఓ యు డిఎ) - షేక్ రియాజ్ - ఒంగోలు - జెఎస్పికి ప్రకటించారు. జానపద కళలు %డ% సృజనాత్మకత అకాడమీ - శ్రీ వంపూరు గంగులయ్య - పాడేరు (ఎస్టీ) - జెఎస్పికి కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత, లింగబలిజ సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - స్వప్న - అనంతపూర్ అర్బన్ - టిడిపికి దక్కింది. ఇక.. ఆంధ్రప్రదేశ్ కృష్ణ బాలిజ / పూసల సహకార ఆర్థిక కార్పొరేషన్ లిమిటెడ్ - త్రిమూర్తులు గంట - భీమవరం - టిడిపికి ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జంగం సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - వి. చంద్రశేఖర్ - పీలేరు - టిడిపికి కేటాయించగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దాసరి సంక్షేమ మరియు అభివృద్ధి సంఘం - వెంకట రత్నాజీ పొత్నూరు - శృంగవరపుకోట - టిడిపికి దక్కింది.

# దేశవ్యాప్తంగా 'ఓట్ల చోరీ' : ఈసీపై రాహుల్ విసుర్లు





దిల్లీ: గతేడాది ఏడాది జరిగిన కర్ణాటక, మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా ఓటర్లను మోసం చేయడానికి ఎన్నికల కమిషన్ తో కుమ్మక్కైందని..ఇప్పుడు బిహార్ ఎన్నికల్లో కూడా అదే వ్యూహాన్ని అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. "ఒకటి, రెండు కాదు... చాలా సీట్లలో అవకతవకలు జరిగాయి. ఇదంతా జాతీయ స్థాయిలో... ఓ క్రమపద్ధతిలో జరుగుతోంది. ఎన్నికల కమిషన్‌కు కూడా ఈ విషయం తెలుసు. దానిని నిరూపించడానికి మా దగ్గర ఇన్ని రోజులు ఎటువంటి ఆధారాలు లేవు. ఇప్పుడు ఆధారాలు మా చేతికి వచ్చాయి. ఇంకా చాలా విషయాలు బయటకు రాబోతున్నాయి. " అంటూ ఈసీని హెచ్చరించారు. ఓట్ల దొంగతనం ఎన్నికల కుంభకోణం మాత్రమే కాదని..ప్రజాస్వామ్యానికి జరిగిన పెద్ద ద్రోహమని రాహుల్ అన్నారు. సమయం వచ్చినప్పుడు ఓట్ల చోరీకి పాల్పడిన వారికి కచ్చితంగా శిక్ష పడుతుందన్నారు. పార్లమెంట్ వెలుపల విపక్ష ఎంపీలు నిరసన చేపట్టిన అనంతరం కాంగ్రెస్ నేత మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. స్కాన్ చేసిన ఓటరు జాబితా చిత్రాలను పోస్టు చేయడానికి బదులుగా డిజిటల్ ఓటరు జాబితాలను విడుదల చేయాలని ఈసీని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకే ఈ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక లో తమ పార్టీ అధికారంలోకి వచ్చాక ఓ నియోజక వర్గంలో సర్వే నిర్వహించగా.. దాదాపు లక్ష నకిలీ ఓట్లు తేలినా ఈ విషయంపై ఎన్నికల సంఘం మౌనం వహిస్తోందని రాహుల్ మండిపడ్డారు. స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాత ఎన్నికలను నిర్వహించి.. ప్రజల ఓటు హక్కును కాపాడాల్సిన ఎన్నికల సంఘమే ఇలా చేస్తే ఇంకెవరికి ఫిర్యాదు చేయాలని ప్రశ్నించారు. 'ఓట్ల చోరీ' దేశవ్యాప్తంగా లోక్‌సభ, శాసనసభ ఎన్నికల సందర్భంగా అనేక నియోజకవర్గాల్లో కొనసాగిందని రాహుల్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాలని కోరారు.

# ఆ సీఎంలు మాట్లాడారు.. త్వరలోనే సెమీకండక్టర్ ప్లాంట్ నిర్మాణ పనులు: అశ్వినీ వైష్ణవ్




దిల్లీ: కేంద్ర క్యాబినెట్ కొత్తగా ఆమోదించిన నాలుగు సెమీకండక్టర్ తయారీ ప్లాంట్ల నిర్మాణ పనులు అతి త్వరలోనే ప్రారంభమవుతాయని మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తెలిపారు. గతంలో మంజూరైన ఆరు ప్లాంట్‌లకు అనుమతులన్నీ రికార్డు సమయంలోనే వచ్చాయన్నారు. చాలావరకు 100 రోజుల్లోనే అనుమతులు వచ్చేశాయని.. ఆరు నెలల వ్యవధిలోనే వారు తమ డిజైన్, నిర్మాణాలను ప్రారంభించారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రకటించిన వాటి విషయంలోనూ అదే పురోగతి ఉంటుందని భావిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సీఎంలు ఇప్పుడే తనతో మాట్లాడారని వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీకి వారు కృతజ్ఞతలు చెప్పారని తెలిపారు. రికార్డు సమయంలోనే నిర్మాణ పనులను ప్రారంభిస్తామని తనకు హామీ ఇచ్చారన్నారు. దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ పచ్చజెండా ఊపిన విషయం తెలిసిందే. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రం పేర్కొంది. పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లఖ్‌నవూ మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

# తిరుమల వెళ్లే భక్తుల వాహనాలకు 'ఫాస్టాగ్' లేకపోతే నో ఎంట్రీ



అమరావతి: శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఒక ముఖ్యమైన సూచన చేసింది. ఇకపై తిరుమలకు వెళ్లే అన్ని రకాల వాహనాలకు ఫాస్టాగ్ ను తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధన స్వాతంత్ర్య దినోత్సవం రోజైన ఆగస్టు 15వ తేదీ నుంచి అమల్లోకి రానున్నట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మంగళవారం స్పష్టం చేశారు. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీని నియంత్రించడం, భక్తులకు మెరుగైన భద్రతా ప్రమాణాలు కల్పించడం, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఆగస్టు 15 నుంచి ఫాస్టాగ్ లేని వాహనాలను తిరుమల ఘాట్ రోడ్డుపైకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని ఆయన తేల్చిచెప్పారు. భక్తుల సౌకర్యార్థం, ఫాస్టాగ్ లేని వాహనదారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ తెలిపింది. అలిపిరి టోల్ ప్లాజా వద్ద ఐసీఐసీఐ బ్యాంకు సహకారంతో ఒక ప్రత్యేక ఫాస్టాగ్ జారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఫాస్టాగ్ లేని వారు ఈ కేంద్రంలో తక్కువ సమయంలోనే దాన్ని పొంది, ఆ తర్వాతే తమ వాహనాల్లో తిరుమలకు ప్రయాణించవచ్చని వివరించారు. ఈ మార్పును భక్తులందరూ గమనించి, టీటీడీకి పూర్తి స్థాయిలో సహకరించాలని చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. తిరుమలకు వచ్చే భక్తులు తమ ప్రయాణానికి ముందే వాహనానికి ఫాస్టాగ్ ఉండేలా చూసుకోవాలని సూచించారు.

# గట్టు వామనరావు దంపతుల హత్య.. సుప్రీంకోర్టు కీలక తీర్పు



న్యూఢిల్లీ : తెలంగాణలో నాలుగేళ్ల క్రితం సంచలనం సృష్టించిన గట్టు వామనరావు దంపతుల హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసు విచారణను సీబీఐకి అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సీబీఐ విచారణకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. మరోవైపు, వామనరావు దంపతుల మరణ వాంగ్మూలం వీడియో అసలుదేనని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నివేదిక స్పష్టం చేసింది. ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు సమర్పించింది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని ఆదేశించింది. న్యాయవాదులైన గట్టు వామనరావు, ఆయన భార్య 2021 ఫిబ్రవరి 17న పెద్దపల్లి జిల్లాలోని కల్వచర్ల వద్ద కారులో వెళుతుండగా దారుణ హత్యకు గురయ్యారు. వామనరావు దంపతుల హత్య కేసును సీబీఐకి అప్పగించాలని కోరుతూ వామనరావు తండ్రి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు సానుకూలంగా స్పందించింది.

# అవినాశ్ ను అరెస్ట్ చేశారని అంటున్నారు...

## టీడీపీని ఎమ్మెల్సీని కూడా అరెస్ట్ చేశారు కదా: డోలా వీరాంజనేయస్వామి



అమరావతి: పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని ఏపీ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. పోలింగ్ నేపథ్యంలో ఓటర్లకు పోలీసులు పూర్తి భద్రత కల్పిస్తున్నారని చెప్పారు. వైసీపీ నేతలు ఇంటింటికీ తిరిగి ఓట్లు అడుగుతున్నారని... ఎన్నికల్లో దాదాపు రూ. 100 కోట్లకు పైగా ఖర్చు పెట్టారని ఆరోపించారు. 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయినా వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రావడం లేదని వీరాంజనేయస్వామి విమర్శించారు. పులివెందులలో కూడా వైసీపీకి ఓటమి ఖాయమని... ఈ విషయాన్ని వాళ్లు జీర్ణించుకోలేక టీడీపీ వాళ్లు రిగ్గింగ్ చేస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేశారని వైసీపీ నేతలు అంటున్నారని.. టీడీపీ ఎమ్మెల్సీని కూడా అరెస్ట్ చేశారు కదా? అని ప్రశ్నించారు. వైసీపీ మాదిరి తాము గొడవలు, ధర్నాలు చేయడం లేదని అన్నారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పారు. వైసీపీ నేతలు ప్రతిదాన్ని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# నీడ్ బెస్డ్ సర్వే పూర్తి చేయని అధికారుల పై కలెక్టర్ సీరియస్...

- ఎంపీడీవోలకు ఇచ్చిన లక్ష్యాలను నూరుశాతం పూర్తి చేయాలి
- డెంగ్యూ జ్వరాల నమోదుపై జిల్లా కలెక్టర్ ఆరా
- త్రాగునీటి సరఫరా లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగష్టు 12 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి. వెంకట మురళి అధికారులకు సూచనలు చేశారు. మంగళవారం, స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశ మందిరంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏపీఎన్ఆర్ఈజీఎస్ పనుల కింద మండలాలలో మిగిలి ఉన్న 46 పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన ఎంపీడీవోలకు సూచించారు. పనులకు సంబంధించి లేబర్ బడ్జెట్ వినియోగంపై వారికి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయకపోవడం గల కారణాల పై ఆయన ఎంపీడీవోలను ఆరా తీశారు. ఎంపీడీవోలకు ఇచ్చిన లక్ష్యాలను 100% పూర్తి చేయాలన్నారు. ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయుటలో ముందు వరుసలో ఉన్నటువంటి ఎంపీడీవోలకు ఆగస్టు 15వ తేదీన ప్రశంస పత్రాలు అందజేయుటకు వారి పేర్లను ప్రతిపాదించాలని పిడి డ్వామా కు తెలిపారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులకు సంబంధించి జాబ్ కార్డుల జారీ పై ఆయన ఆరా తీశారు. మండలాల్లో దిగువ స్థాయి కుటుంబాలను గుర్తించి వారికి జాబ్ కార్డులు ఇవ్వాలన్నారు. జాబ్ కార్డు లేకపోవడం వలన వారు పొందవలసిన ప్రయోజనాలను పొందలేకపోతున్నారని ఆయన అన్నారు. పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ పై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలాల వారీగా బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ విషయమై ఆయన గణాంకాలను పరిశీలించారు. బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్ చేయకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. ప్రతి మండలంలో, మున్సిపాలిటీలో మార్గదర్శకులను గుర్తించి వారికి బంగారు కుటుంబాలను మ్యాపింగ్ చేయాలని ఆయన తెలిపారు. నీడ్ బేస్డ్ సర్వే ను వెంటనే పూర్తి చేయాలన్నారు. నీడ్ బేస్డ్ సర్వేను పూర్తి చేయని అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తపరిచారు. సర్వేను ప్రతి మండలంలో 100 శాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో డెంగ్యూ జ్వరాల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్లపై జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో డెంగ్యూ జ్వరాల నమోదుపై వైద్యాధికారులను ఆయన ఆరా తీశారు. గడిచిన రెండు రోజుల్లో కొల్లూరు మండలం లో పెద్దలంక, చింతలలంక గ్రామాలలో 2 కేసులు, ఈదుపల్లి,యాజలి లో ఒక్కొక్క కేసు నమోదయిందని వైద్యాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. డెంగ్యూ జ్వరం వచ్చిన వారికి ఇస్తున్న వైద్యంపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. డెంగ్యూ కేసులపై లైన్ డిపార్ట్మెంట్లన్నీ సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు డెంగ్యూ కేసులపై సమీక్ష చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి మండలంలో, మున్సిపాలిటీల్లో ఎక్కడా కూడా వర్షపునీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. మండలాల్లో సచివాలయ సిబ్బంది, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ సిబ్బందికి డెంగ్యూ జ్వరాల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి వారికి అందజేసి అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ప్రతి నివాస ప్రాంతాల్లో వాల్ పోస్టర్లు ఉంచాలన్నారు. ప్రతి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో ఫాగింగ్, ఆయిల్ బాల్స్, స్ప్రేలు చేయాలన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారులు సిబ్బంది చేత పనిచేయించాలని, అట్లు పనిచేయని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అధికారులు పనిచేయకపోతే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారాలను హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ లో లెగిసిని ఎప్పటికప్పుడు తీసివేయాలన్నారు. ఏ గ్రామంలోనైనా డెంగ్యూ కేసులు నమోదైతే ఆ గ్రామం మొత్తం ఇంట, బయట, కాలువలో యాంటీబయాటిక్ స్ప్రే చేయాలన్నారు. చెత్త సేకరణ పై ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ఎక్కువ శాతం నమోదైన మండలాల ఎంపీడీవోలను ఆయన ఆరా తీశారు. మండలాల్లో చెత్త సేకరణ విషయమై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన పంచాయతీ అధికారికి పలు సూచనలు చేశారు. జిల్లాలో టైఫాయిడ్ జ్వరాలు నమోదవుతున్నాయని, టైఫాయిడ్ జ్వరాలు సోకడానికి గల కారణం త్రాగునీటి కలుషితమే కారణమని జిల్లా కలెక్టర్ మురళి తెలిపారు. త్రాగునీటి సరఫరా లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలన్నారు. త్రాగునీటి సరఫరా లో డ్రైనేజీ నీళ్లు కలుస్తున్నాయో లేదో పర్యవేక్షించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆయన సూచించారు. ఏ ప్రాంతంలో నైతే టైఫాయిడ్ జ్వరాలు నమోదవుతాయో ఆ ప్రాంతంలో నీళ్ల వినియోగంపై పర్యవేక్షించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. కేసులు నమోదైన తర్వాత తీసుకునే చర్యలకు గాను, ముందుగా చర్యలు తీసుకొని కేసులు నమోదు కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిడి డ్రామా విజయలక్ష్మి, డిపిఓ ప్రభాకర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, పంచాయతీరాజ్ ఈఈ వేణుగోపాల్ రెడ్డి,బాపట్ల డివిల్డిఓ విజయలక్ష్మి, చీరాల డివిల్డిఓ పద్మావతి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పీఎం మాధవి, అన్ని మండలాల ఎంపీడీవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తుంది

- ప్రతి కార్మికుడు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఉండాలి
- పరిశ్రమల వద్ద ప్రతి 15 రోజులకు ఒకసారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగష్టు 12 : కార్మికుల సంక్షేమం, వారి హక్కుల సంరక్షణ బాధ్యత అధికారులదేనని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పరిశ్రమలలో ప్రమాదాల నివారణ, ముందస్తు జాగ్రత్త చర్యలపై పరిశ్రమల యాజమాన్యం, అనుబంధశాఖల అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశం నిర్వహించారు. కార్మికుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ చెప్పారు. సంక్షేమ పథకాలను కార్మికులందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కార్మికుడికి ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆ సంఘటిత రంగ కార్మికులందరిని ఈ శ్రమ పోర్టల్ లో చేర్చాలన్నారు. మన రాష్ట్రంలోని కార్మికులు, ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు విధిగా ఈ శ్రమ కార్డులు జారీ చేయాలన్నారు. ఏ పరిశ్రమలోనైనా కార్మికుడిగా పని చేస్తుంటే వారిని తప్పనిసరిగా పిఎఫ్, ఈఎస్ఐ లో రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశ్రమల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్మికులలో ముఠా నాయకులను చైతన్యపరిచి, పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్మికులు శ్రమ దోపిడీకి గురి గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. పని దినాలలో ఒకరోజుకు ఎనిమిది గంటలే పనిచేయాల్సి ఉందన్నారు. 8 గంటల పని దినాలు పక్కాగా అమలు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వారానికి ఒక సెలవు తప్పనిసరిగా ఉండాలన్నారు. జాతీయ పండుగ దినాలు, ప్రభుత్వ సెలవు దినాలను కార్మికులకు వర్తింపచేయాలన్నారు. పరిశ్రమలు, వివిధ కంపెనీలకు సంబంధించిన యజమానులకు పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కార్మికులకు ఆన్ లైన్ ద్వారానే వేతనాలు అందించాలన్నారు. కార్మికులందరిని రాష్ట్ర ఎంప్లాయ్ మెంట్ పోర్టల్లో చేర్చాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశ్రమల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్మికులలో ముఠా నాయకులను చైతన్యపరిచి, పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. కోస్తాతీర ప్రాంతాలుగా ఉన్న బాపట్ల జిల్లాలో ఆక్వా, అనుబంధ పరిశ్రమలు, తదితర పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యంపై కాలుష్య నియంత్రణ మండలి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో కార్మిక శాఖ డిప్యూటీ చీఫ్ త్రినాథ్, డిప్యూటీ కమిషనర్ గాయత్రిదేవి, సహాయ కార్మిక శాఖ కమిషనర్ వెంకట శివప్రసాద్, సహాయ కార్మిక శాఖ అధికారి వి.సాయిజ్యోతి, పరిశ్రమలశాఖ జిల్లా మేనేజర్ రామకృష్ణ, తదితర శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలి






రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగష్టు 12 : పరిశుభ్రతతోనే విద్యార్థుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో మంగళవారం జరిగింది. చేతుల పరిశు భ్రంగా కడుక్కోవటంపై విద్యార్థులు ప్రదర్శన, పౌష్టికాహార పదార్థాల వినియోగంపై ముఖ్య ప్రదర్శనలు విద్యార్థులను అంతగానో అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను కలెక్టర్ అందజేశారు. చేతులు శుభ్రంగా కడుగుకుని భోజనం చేస్తే నులిపురుగులను నివారించగలమని కలెక్టర్ చెప్పారు. భోజనం తినే ముందు, తిన్న తర్వాత, అలాగే మరుగుదొడ్డికి వెళ్ళిన తర్వాత చేతులను శుభ్రంగా సోపు తో కడుగుకోవాలన్నారు. అలా చేయకపోతే సూక్ష్మజీవులు మీ చేతుల ద్వారా పొట్టలోకి వెళ్లి పలు రకాల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కడుపులో నులిపురుగులు ఉంటే రక్తహీనతకు గురయ్యే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు పరిశుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. చేతుల శుభ్రంగా కడుక్కోవడం ద్వారా నులిపురుగులను నిర్మూలించగలమని స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. విద్యార్థులంతా ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో వైద్య సేవలు అందిస్తుందన్నారు. విద్యార్థుల మంచి భవిష్యత్తు కొరకు అన్ని సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఉన్నతమైన భవిష్యత్తు కల్పించడానికి ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటుందన్నారు. నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయడానికి ప్రభుత్వమే నేరుగా మీ వద్దకు వస్తుందన్నారు. బాల్య దశలో ఆరోగ్యంగా విద్యార్థులు ఉండాలంటే మూడు నెలలకు ఒకసారి కచ్చితంగా నులిపురుగుల మందులు వాడాలని కలెక్టర్ చెప్పారు. విద్యార్థుల మంచి భవిష్యత్తుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ రత్న మన్మోహన్, ఆర్.బి.ఎస్.కె పీవో డాక్టర్ లలితా రాజేశ్వరి, డి సి డాక్టర్ ప్రవీణ్, డిపిఎమ్ఓ డాక్టర్ మనోజ్, డాక్టర్ మౌనిక, డిప్యూటీ డెమో బి మరియమ్మ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల హెచ్చరికలతో అధికారులు అప్రమత్తం కావాలి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగష్టు 12 : భారీ వర్షాల హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. విపత్తు నిర్వహణ, పర్యవేక్షణపై ఆర్డీవోలతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. భారీ వర్షాలతో జలమయం అయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ చెప్పారు. భారీ వర్షాలకు రూపొందించిన ప్రణాళిక సమర్థంగా అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తుపాను వస్తే ఏ ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలో, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణానది ఎగువ ప్రాంతాల నుంచి 2.50 లక్షల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల చేస్తున్నందున్న అధికారులు అప్రమత్తం కావాలన్నారు. మొదటి హెచ్చరిక వెలువడనుందన్నారు. ఈ నెల 14, 15 తేదీలలో భారీ వర్షాల హెచ్చరికలు వచ్చాయన్నారు. ఈ నేపథ్యంలో వరద నీరు 4 లక్షల క్యూసెక్కుల కంటే మరింత పెరిగే అవకాశం ఉందని రివర్ కన్సర్వేటర్ అధికారులు నివేదికలు వచ్చాయన్నారు. అధికారులు మందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల హెచ్చరికలతో మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. ముందుగా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, తక్షణమే సహాయక చర్యలు తీసుకోవడంపై సిద్ధం కావాలన్నారు. గ్యాస్ సిలిండర్లు, వాహనాలు, జనరేటర్లు, ప్రొక్లైన్ యంత్రాలు సిద్ధం చేసుకోవాలన్నారు. అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని ఆయన పలు సూచనలు చేశారు.

# పేకాట స్థావరం పై పట్టణ పోలీసులు మెరుపుదాడి



రాయల్ జర్నలిజం(బాపట్ల)ఆగష్టు 12 : ఎటువంటి జూదాలు నిర్వహించినా సహించేది లేదని పట్టణ సి ఐ రాంబాబు అన్నారు. స్థానిక పటేల్ నగర్ రెండవ లైన్ లో పేకాట జూదం జరుగుతుందన్న సమాచారం తో పట్టణ సి.ఐ రాంబాబు తమ సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట ఆడుతున్న పదిమందిని అదుపులోనికి తీసుకొని వారివద్ద నుండి రూ.43, 600 ల నగదును స్వాదీన పరచుకున్నట్లు సి.ఐ రాంబాబు తెలిపారు. పట్టణ పరిదిలో ఎక్కడైనా ఎటువంటి చట్టవ్యతిరేకమైన జుదక్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిసినా, ఎటువంటి అసాంఘీక కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు మీకు తెలిసిన ఎడలా పట్టణ పోలీసులకు సమాచారం అందించవలసినదిగాను, అట్లు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచటం జరుగుతుందని అన్నారు.

# ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ యువజన దినోత్సవం



'యస్ వి కెన్ యూత్' ఆర్గనైజేషన్, 'వి ది పీపుల్ ఇండియా మంగళూరు', 'కింగ్స్ కాలేజ్ లండన్ పూర్వ విద్యార్థుల సంఘం', ఆంధ్ర విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు భారత ప్రభుత్వ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని మత సామరస్య సదస్సును నిర్వహించాయి. 'సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ: భవిష్యత్తులో మిలీనియల్స్, జెన్-జెడ్ మరియు జెన్-ఆల్ఫా సామాజిక-ఆర్థికాభివృద్ధి' అనే అంశంపై ఈ సదస్సు ప్రధానంగా దృష్టి సారించింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభోత్సవ కార్యక్రమం మొదలైంది. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ మరియు భారత ప్రభుత్వ వ్యవసాయ ఆర్థిక పరిశోధన కేంద్రం అధిపతి ఆచార్య బి. లిల్లీ గ్రేస్ యూనిస్ స్వాగతోపన్యాసం చేశారు. 'యస్ వి కెన్ యూత్' (%ఔజ%) మరియు ఐక్యరాజ్యసమితి యువతపై రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించారు.

'యస్ వి కెన్ యూత్' ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు, మేఘాలయ ప్రభుత్వ %చీ×ూ+% ప్రాజెక్ట్ ఆఫీసర్ స్టీఫెన్ అనురాగ్ ప్రత్తిపాటి సదస్సు ఉద్దేశాన్ని వివరించారు. భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖకు చెందిన %జ+ఔదీ, ౡూ, ౧+% ప్రాంతీయ సంచాలకులు నల్లి జ్యోతి కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి. పి. రాజశేఖర్ అధ్యక్షోపన్యాసం చేయగా, ఐక్యరాజ్యసమితి సమాచార కేంద్రం (%ఖచీ×జ%) సంచాలకులు డారిన్ ఫారెంట్ ముఖ్య ఉపన్యాసం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంకు చెందిన డాక్టర్ గిరిబాబు తెలుగులో అనువదించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఈ సదస్సులో ఆరు మతాలకు చెందిన ప్రముఖులతో ఏర్పాటు చేసిన ప్యానల్ సెషన్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. స్టీఫెన్ అనురాగ్ ఈ కార్యక్రమానికి సమన్వయం వహించారు. ప్యానల్ సభ్యులు:

-బౌద్ధ పండితుడు %ఉ% పల్మోనాలజిస్ట్ డా. మతురి శ్రీనివాస్ (బౌద్ధమతం)
-యూత్ ఇన్ఫ్లుయెన్సర్, వైజాగ్ సిల్వియా సెలెస్టినా (క్రైస్తవం)
-మిషన్ కర్షకదేవోభవ జాతీయ అధ్యక్షులు డా. అడారి కిషోర్ కుమార్ (హిందూమతం)
-ఆస్ఫియా మొహమ్మద్,న్యాయవాది (ఇస్లాం)
-రేష్మా జైన్, జర్నలిస్ట్, బెంగుళూరు (జైనమతం)
-వైజాగ్ డా. డి. ఎస్. ఆనంద్, గురుద్వారా అధ్యక్షులు (సిక్కు మతం)

జాతీయ గీతాలాపనతో ఈ కార్యక్రమం ముగిసింది. ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఐక్యత, సమ్మిళితత్వాన్ని మరియు స్థిరమైన ప్రగతిని ప్రోత్సహించడానికి ఈ సదస్సులో పాల్గొన్న వారందరికీ ఈ కార్యక్రమం ప్రేరణనిచ్చింది.


## ఇళ్ళ చుట్టూ నీరు-చిట్టడవిని తలపిస్తున్న తీరు



**జగ్గయ్యపేట**

వాన నీరు పోదు.నిలువ నీరు కొనేరును తలపిస్తుంది. దీనికి తోడు అడవిని తలపించే చెట్లు.అసలే శ్రావణ మాసం రోజులు.అంటు వ్యాధులు ప్రబలే కాలం.నిలువ నీటినుండి బయటకు వచ్చి అపుడపుడు పాములు ఇక్కడి నివాసితులను భయాందోళనలకు గురి చేస్తుంటాయి.ఇది జగ్గయ్యపేట పట్టణంలోని సత్యనారాయణపురం సాయి బాబా గుడి వెనుక బజారు నివాసితుల దుస్థితి.మున్సిపల్ అధికారులు ఈ విషయంపై తగు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## భక్తి శ్రద్ధల మధ్య ముగిసిన రాఘవేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు



కాకినాడ(శ్రీ పేజావర మఠ విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ ఆశీస్సులతో, విశాఖపట్నం మధ్వసంఘం ఆధ్వర్యంలో, మఠాధికారి పవనాచార్ పర్యవేక్షణలో శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలు ముగిశాయి. ప్రధాన అర్చకులు ప్రసాద్ నేతృత్వంలో మృత్తిక బృందావనానికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, కానకాభిషేకం, పరిమళ గ్రంథ పారాయణం, ప్రవచనాలు, భజన, సంగీత కార్యక్రమాలు, పల్లకి ఉత్సవం, రథోత్సవం, అష్టావధానం, ఉయ్యాల సేవ వంటి వైభవోత్సవాలు నిర్వహించారు.మూడు రోజులపాటు కొనసాగిన ఈ వేడుకల్లో భువనేశ్వరి జ్యోతి బట్ సంగీతం, ఆకొండ వెంకటరావు బృందం భజనలు ఆకట్టుకున్నాయి. సుమారు 3,000 మందికి అన్నసంతర్పణ చేశారు. మధ్వసంఘ అధ్యక్షులు కోటి నరసింగరావు, మఠాధికారి పవనాచార్‌తో పాటు పలువురు పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా రాచర్ల మండలం అనుమలవీడు గ్రామంలో బాలిక కిడ్నాప్ కదా సుఖాంతం




కేవలం గంట వ్యవధిలోనే బాలికను గుర్తించిన పోలీసులు..ఉదయం అనుమల వీడు ప్రభుత్వ పాఠశాలకు 4వ తరగతి చదువుతున్న అంజలిని వెళు తుండగా కిడ్నాప్ చేసిన దుండగులు..కారులో వచ్చి బాలికను ఎత్తుకు వెళ్ళినట్లు గుర్తించిన పోలీసులు... జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన డీఎస్పీ నాగరాజు..కడప, నంద్యాల, కృష్ణాజిల్లా వైపు వెళ్లే వాహనాలపై నిఘా ఉంచడంతో పాటు చెక్ పోస్టులలో సిబ్బందిని అప్రమత్తం చేశామన్న డిఎస్పి నాగరాజు.భయంతో బాలికలను పెద్దారవీడు మండలం దేవరాజు గట్టు వద్ద విడిచిపెట్టిన దుండగులు.బాలికలు తమ సంరక్షణలోకి తీసుకున్న పెద్దారవీడు పోలీసులు.. బాలికను తల్లి వద్దకు చేర్చిన పోలీసులు, కూతురు కనిపించడంతో కన్నీటితో హత్తుకున్న తల్లి రాజేశ్వరి, తండ్రి పాపయ్య..గంటల వ్యవధిలోనే పాపను గుర్తించి తమకు అప్పగించిన జిల్లా ఎస్పీ దామోదర్ కు పోలీసు సిబ్బందికి రుణపడి ఉంటామన్న బాలిక తల్లిదండ్రులు.

# స్వప్నాల నుంచి సాకారం - అభివృద్ధి పథంలో జగయ్యపేట

## రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట**

జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో, ప్రజలు ఏళ్ల తరబడి కలగన్న రోడ్ నిర్మాణం ఇప్పుడు సాకారమవుతోంది. ?7 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్ పనుల శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) చేతుల మీదగా ఈరోజు ఘనంగా జరిగింది. ఈ పనులు 15వ ఫైనాన్స్ నిధుల సహాయంతో అమలు కానున్నాయి.ఈ కార్యక్రమంలో గౌరవనీయ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) , మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర , 7వ వార్డు కౌన్సిలర్ పూసాల సీతారావమ్మ , స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ "ఏళ్ల తరబడి ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్ పనులు ఇవాళ ప్రారంభం కావడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. ఇది ప్రజల సౌకర్యం కోసం మొదలైన అభివృద్ధి యాత్రలో మరో ముఖ్యమైన అడుగు. వర్షాకాల సమస్యలు తగ్గి రాకపోకలు సులభతరం అవుతాయి. ఇంకా అవసరమైన పనులు త్వరలో చేపడతాం" అన్నారు.మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ "గత 40 ఏళ్ల మున్సిపాలిటీ చరిత్రలో ఇంత స్థాయిలో పనులు, నిధులు మంజూరైన సందర్భం ఇదే మొదటిసారి. ఇది రాష్ట్రానికి మరియు పట్టణానికి ఉన్న ఉత్తమ నాయకత్వం వలన సాధ్యమైంది. ఇది నిజంగా ప్రజల ప్రభుత్వమని నిరూపిస్తోంది" అన్నారు.కౌన్సిలర్ పూసాల సీతారావమ్మ మాట్లాడుతూ "మన వార్డు ప్రజలు ఈ రోడ్ కోసం ఎన్నో



సంవత్సరాలుగా ఎదురుచూశారు. ఈ రోజు ఆ కల నిజమైంది. , మున్సిపల్ చైర్మన్ , మరియు నా పట్ల ప్రజల గౌరవం, నమ్మకం రెట్టింపయింది. అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు" అన్నారు.స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ "ఇన్నేళ్లుగా ఎదురుచూసిన రోడ్ ఈ రోజు ప్రారంభం కావడం పండుగ వంటిదే. %మీూ% , చైర్మన్ , కౌన్సిలర్ కి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు" అన్నారు.సందర్శనలో భాగంగా ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూటమీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ 2 టౌన్ పోలీస్

## మహిళల అవగాహన సమావేశం



కృష్ణ జిల్లా SPగం R. గంగాధర్ ఆదేశాలతో నిజాంపేట్ ప్రాంతంలో మహిళల కోసం నిర్వహించిన అవగాహన సమావేశాన్ని గుడివాడ %××% టౌన్ సీఐ శ్రీ %జీ=ఖ% హనీష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీమ్ సభ్యులు మహిళలకు భద్రత, సాంకేతిక అవగాహన, మరియు కుటుంబ సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలపై వివరించారు.

ప్రధాన అంశాలు:

- శక్తి యాప్ ఉపయోగం గురించి వివరించబడింది. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు తక్షణ సహాయం పొందేందుకు ఇది ఎంత ఉపయోగకరమో తెలియజేశారు.
- అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు:
  - 181 %-% మహిళల హెల్ప్‌లైన్
  - 1098 %-% బాలల హెల్ప్‌లైన్
  - 1930 %-% సైబర్ నేరాల నివేదిక కోసం
  - 1972 %-% మాదక ద్రవ్యాలు హెల్ప్ లైన్
- పిల్లల మొబైల్ వినియోగంపై తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయడం ఎంత ముఖ్యమో వివరించారు. సోషల్ మీడియా, గేమ్స్, మరియు అనుచిత కంటెంట్ నుండి పిల్లలను రక్షించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

లోన్ యాప్స్ ప్రభావాలు:

- అనధికారిక లోన్ యాప్స్ ద్వారా అప్పులు తీసుకోవడం వల్ల మహిళలు ఆర్థికంగా, మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురవుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయి.

## విద్యార్థుల ఆరోగ్యం కోసం అల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ




**జగ్గయ్యపేట .**

పెనుగంచిప్రోలు మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో ని ఈరోజు న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆల్బెండజోల్ టాబ్లెట్స్ ఏ ఎన్ ఎమ్ కరుణ పంపిణీ చేశారు. పిల్లల ఆరోగ్యం కోసం ప్రతి ఒక్క విద్యార్థి టాబ్లెట్స్ వేసుకోవాలని హెచ్ ఎమ్ శెట్టిపోగు రాము తెలియజేసారు. ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం కోసం చేస్తున్న ఇటువంటి కార్యక్రమం విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ ఉపాధ్యాయిని అంకమ్మ, మధ్యాహ్న భోజనం సిబ్బంది కొమ్ముకూరి మరియమ్మ, కుమారి, ఆయా శాంతమ్మ ఎస్ ఎమ్ సి సభ్యులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ అవగాహనతో పాటు సమగ్ర వైద్య సేవలు...

## పోలీస్ సిబ్బంది కి ఉచిత వైద్య శిబిరం...



కాకినాడ గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, ట్రినీటి హాస్పిటల్, కాకినాడ రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగాణం లో ఉన్న కళ్యాణ మండపం లో కాకినాడ అర్బన్ మరియు రూరల్ పోలీస్ విభాగాల సిబ్బందికి ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ స్క్రీనింగ్ తో పాటు, జనరల్ మెడిసిన్, గైనకాలజీ, డెంటల్, ఫిజియోథెరపీ, ఆప్తమాలజీ వంటి విభాగాల్లో నిపుణ వైద్యులు ఉచిత పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించారు.జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సహకారంతో ఈ శిబిరం జరిగింది. పోలీసు సిబ్బందికి డ్యూటీ భారం ఎక్కువగా ఉండటం వల్ల, వారికి సమయానికి సమగ్ర ఆరోగ్య పరీక్షలు చేయడం కష్టమవుతుందని, ఈ నేపథ్యంలో ఈ శిబిరం ప్రత్యేకంగా నిర్వహించామని క్యాంప్ కో%-%ఆర్డినేటర్ రిక్కీ గూటం తెలిపారు.అమెరికా నుండి ప్రత్యేకంగా విచ్చేసిన డాక్టర్ సుష్మా గొరిల్ల ఈ శిబిరంలో తన వైద్య సేవలను అందిస్తున్నారు. ఆమె ప్రస్తుతం ట్రినీటి హాస్పిటల్‌తో అనుసంధానంగా రీసెర్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. డాక్టర్ సుష్మా మాట్లాడుతూ పోలీసు సిబ్బంది తరచుగా ఎదుర్కొనే ఒత్తిడి, అసమయ భోజనం, నిద్రలేమి వంటి కారణాలు దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తాయి. వారిలో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం, ప్రారంభ దశలో వ్యాధులను గుర్తించడం తమ బాధ్యత గా చేపడుతున్నట్లు చెప్పారు.శిబిరం లక్ష్యాలను వివరిస్తూ ప్రారంభ దశలో క్యాన్సర్‌ను గుర్తించి సమయానికి చికిత్స అందించడం,పోలీసు సిబ్బందిలో ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం,జనరల్, గైనిక్, దంత, కంటి మరియు ఫిజియోథెరపీ వంటి విభాగాల్లో సమగ్ర వైద్య సేవలు అందించడం లక్ష్యం గా చేసుకుని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.ఉచిత మందులు, ఫాలో-అప్ చికిత్స ద్వారా నిరంతర ఆరోగ్య సంరక్షణకు తోడ్పటు అందిస్తున్న ట్రినీటి హాస్పిటల్ యాజమాన్యం పట్ల పోలీసు అధికారులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, వైద్య బృందం, రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. నిర్వాహకులు, భవిష్యత్తులో కూడా ఈ తరహా ఉచిత ఆరోగ్య శిబిరాలను విస్తృత స్థాయిలో కొనసాగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరం లో డాక్టర్ సుష్మా గొరిల్ల గైనిక్, జనరల్, డాక్టర్ తన్మయ్ డెంటల్, శ్రీ కిరణ్ ఆప్తామాలజీ, డాక్టర్ సాగర్ ఫిజియో థెరపీ, డాక్టర్ ప్రవీణ గైనకాలజీ, డాక్టర్ ప్రసన్న జనరల్, డాక్టర్ రామ్మూర్తి జనరల్ విభాగాల్లో తమ సేవలు అందజేయడం జరిగిందన్నారు. ఎనిమిది రోజుల లక్ష్యం గా చేపట్టిన ఈ ఉచిత వైద్య శిబిరాలు ఇప్పటికి కె. గంగవరం, ద్రాక్షారామం, కాజులూరు, కాకినాడ ప్రాంతాల్లో చేపట్టడం జరిగిందని వీటిపై ప్రజల్లో అనూహ్య స్పందన లభించిందని, బుధవారం కోనసీమ జిల్లా ఎస్పీ ఆహ్వానం మేరకు అమలాపురం పోలీస్ కార్యాలయం లో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు క్యాంప్ కో -ఆర్డినేటర్ రిక్కీ గూటం వెల్లడించారు.

# హైదరాబాద్‌లో కొత్తగా ఎలివేటెడ్ కారిడార్..

## పనులు షురూ, ఆ రూట్లో తప్పనున్న ట్రాఫిక్ తిప్పలు



హైదరాబాద్: హైదరాబాద్ నగరం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాలకు వెళ్లే వాహనదారులకు త్వరలో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. నగరంలో రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి హెచ్ఎండీఏ సిద్ధమైంది. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి, జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు ఈ కారిడార్లు నిర్మించనున్నారు. ప్రస్తుతం ఒక కారిడార్ పనులు ప్రారంభమయ్యాయి. వీటి ద్వారా సిద్దిపేట, కరీంనగర్, గజ్వేల్ వంటి ప్రాంతాలకు సులభంగా చేరుకోవచ్చు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుంది. హైదరాబాద్ నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాలకు ప్రయాణం చేసేవారికి తీపి కబురు. త్వరలో ట్రాఫిక్ కష్టాలు తీరి.. సాఫీగా ప్రయాణాలు సాగనున్నాయి. నగరంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి హెచ్ఎండీఏ ప్రతిష్టాత్మకంగా రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి మెదటి దశ ఎలివేటెడ్ కారిడార్, రెండో దశలో జేబీఎస్–శామీర్‌పేట ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదించారు. ఇందులో ప్యారడైజ్ – బోయిన్‌పల్లి పనులు ప్రారంభమయ్యాయి. బోయిన్‌పల్లి డెయిరీ ఫామ్ వరకు 5.4 కిలోమీటర్ల మేర నిర్మించనుండగా.. దీని అంచనా వ్యయం రూ. 1550 కోట్లు. ఈ ప్రాజెక్టులో భాగంగా అధికారులు భూసార పరీక్షలు నిర్వహిస్తున్నారు. మూడు నెలల్లో ఈ పరీక్షలు పూర్తి చేసి.. వాటి ఫలితాల ఆధారంగా పిల్లర్ల నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు. ఈ కారిడార్ నిర్మాణానికి డిఫెన్స్కు చెందిన 113.48 ఎకరాల భూమి అవసరం. దీని కోసం డిఫెన్స్ విభాగంతో ఇప్పటికే ఒప్పందం కుదిరింది, భూసేకరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ కారిడార్ మార్గంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ ఉండటం వల్ల బాలాంరాయ్ వద్ద 600 మీటర్ల అండర్‌గ్రౌండ్ టన్నెల్ నిర్మించనున్నారు. దీనికి ఎయిర్‌పోర్ట్ అథారిటీ నుంచి అనుమతి లభించింది. ఈ కారిడార్ పూర్తయితే సికింద్రాబాద్ నుంచి బొల్లారం మీదుగా వెళ్లే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. రెండో కారిడార్ జేబీఎస్ నుంచి శామీర్‌పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డును కలిపేలా 18 కిలోమీటర్ల మేర నిర్మించబడుతుంది. దీని అంచనా వ్యయం దాదాపు రూ. 2000 కోట్లు. ఈ ప్రాజెక్టు పనులను కూడా త్వరలో ప్రారంభించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. డిఫెన్స్ భూముల బదలాయింపు ఒప్పందం పూర్తయిన తర్వాత భూసార పరీక్షలు నిర్వహించి పనులను ప్రారంభిస్తారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ ట్రైనింగ్ సెంటర్ దగ్గర 500 మీటర్ల అండర్‌గ్రౌండ్ టన్నెల్ నిర్మించనున్నారు. ఈ కారిడార్ పూర్తయితే, సికింద్రాబాద్ నుంచి సిద్దిపేట, కరీంనగర్, గజ్వేల్ వంటి ప్రాంతాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రయాణం చేయవచ్చు. ఈ కారిడార్ నిర్మాణం కోసం కంటోన్మెంట్ పరిధిలో సుమారు 10 కిలోమీటర్ల మేర ప్రహరీ గోడను నిర్మించనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్లు పూర్తయితే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుందని, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు ట్రాఫిక్ చిక్కులు లేకుండా ప్రయాణం చేసే వీలుంటుంది.

# ‘గుర్తుపెట్టుకోండి బీజేపీలో ఆ గ్యారెంటీ ఉండదు’..



అమరావతి : ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరే నేతలకు గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక సూచనలు చేశారు. పార్టీలో చేరే ముందు అన్ని విషయాలపై చర్చించాలని, పదవులు, టికెట్ల గురించి ఆశించవద్దని సూచించారు. విజయశాంతి వంటి నేతలు పార్టీని ఎందుకు వీడారో తెలుసుకోవాలని హితవు పలికారు. తెలంగాణ బీజేపీలో కొందరు పెత్తనం చేయడం వల్లే పార్టీ నష్టపోతోందని రాజాసింగ్ విమర్శించారు. హైదరాబాద్ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ బీజేపీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. పార్టీ రాష్ట్ర నాయకత్వంపై అసహనంతో ఆయన రాజీనామా చేయగా.. హైకమాండ్ ఆమోదించింది. ప్రస్తుతం ఆయన ఏ పార్టీలోనూ చేరలేదు. ఇక ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కాషాయం కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. మరికొందరు మాజీ ఎమ్మెల్యేలు సైతం బీజేపీలో చేరేందుకు రెడీగా ఉన్నారని రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు లీకులిచ్చారు. ఈ నేపథ్యంలో ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరేవారికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక సూచనలు చేశారు. బీజేపీలో చేరే ముందు కొన్ని విషయాలు గుర్తుపెట్టుకోవాలని, పూర్తి స్థాయి చర్చలు జరిపి రావాలని ఆయన సూచించారు. పార్టీలో తమకు అనుకూలంగా ఏమీ జరగదని, కార్యకర్తలకు పదవులు ఇప్పించలేరని, టికెట్ గ్యారెంటీ ఉండదని రాజాసింగ్ అన్నారు. తాను 11 ఏళ్లుగా పార్టీలో అణచివేతను ఎదుర్కొంటున్నానని, తమ నియోజకవర్గంలో తమకు కాకుండా ఇతరులకు పదవులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీలో చేరినప్పుడు ముందు వరుసలో ఉన్నప్పటికీ.. తరువాత చివరి స్థానానికి చేరుకుంటారని, ఎన్నికల్లో టికెట్ వస్తుందనే గ్యారెంటీ ఉండదని చెప్పారు. విజయశాంతి, జితేందర్ రెడ్డి, నాగం జనార్దన్ రెడ్డి వంటి నేతలు ఎందుకు పార్టీని వీడి వెళ్లారో వారితో మాట్లాడి తెలుసుకోవాలని రాజాసింగ్ సలహా ఇచ్చారు. తెలంగాణ బీజేపీలో కొందరు తమదే పెత్తనం అని భావించడం వల్లనే పార్టీ సర్వనాశనం అవుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాక్షసులు నాశనమైన తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని, కార్యకర్తల ఆశీస్సులతో ముఖ్యమంత్రి కూడా బీజేపీ నుంచే వస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాజాసింగ్ వ్యాఖ్యలు తెలంగాణ బీజేపీ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. గువ్వల బాలరాజు బీజేపీలో చేరిన నేపథ్యంలో రాజాసింగ్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పార్టీలో ఇతర పార్టీల నుంచి వస్తున్న నేతలకు తగిన గౌరవం దక్కడం లేదని రాజాసింగ్ ఆరోపిస్తున్నట్లుగా ఈ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి.

# ఏపీలో విద్యార్థులకు శుభవార్త..

## నచ్చిన ప్రైవేట్ స్కూల్లో ఉచితంగా చదువుకోవచ్చు.. రూపాయి కట్టక్కర్లేదు



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులకు గుడ్ న్యూస్.. విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు స్కూళ్లలో ఉచిత సీట్ల కోసం ప్రభుత్వం మూడో నోటిఫికేషన్ విడుదల చేసింది. 5 కిలోమీటర్ల పరిధిలోని విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించనున్నారు. అర్హులైన అనాథ, దివ్యాంగ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, హెచ్ఐవీ బాధితుల పిల్లలు, తక్కువ ఆదాయం ఉన్న ఓసీ కుటుంబాల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ నెల 20వ తేదీలోపు %ఓఓఓ.ఎంవ.ఖజూ.న్రశీజ.ఱఅ% లో దరఖాస్తు చేసుకోండి. %ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల కోసం ఒక మంచి అవకాశం. విద్యా హక్కు చట్టం కింద ప్రైవేటు స్కూళ్లలో ఉచిత సీట్లు ఇస్తున్నారు. గతంలో 3 కిలోమీటర్ల పరిధిలో మాత్రమే ఈ సీట్లు ఉండగా, ఇప్పుడు ఆ దూరాన్ని 5 కిలోమీటర్లకు పెంచారు. అంటే, ఇప్పుడు మరింత మంది విద్యార్థులకు ఉచితంగా చదువుకునే అవకాశం లభించింది. దీనికి ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుంది. విద్యార్థులు రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేదు. ప్రైవేటు స్కూళ్లలో మిగిలిన సీట్ల భర్తీకి ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. ఒకటో తరగతిలో 25 శాతం సీట్ల భర్తీకి మూడో నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉచితంగా చదువుకునేందుకు మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. గతంలో ఉన్న నిబంధనలను ప్రభుత్వం సడలించింది. విద్యార్థులు సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ లేదా స్టేట్ సిలబస్ స్కూళ్లలో సీటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అనాథ పిల్లలు, దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, హెచ్ఐవీ బాధితులు, మైనారిటీ, అల్పాదాయ ఓసీ వర్గాల పిల్లలకు మంచి అవకాశం ఉంది. సీబీఎస్ఈ/ఐసీఎస్ఈ/ఐబీ సిలబస్ పాఠశాలల్లో చదవాలనుకునే ఐదేళ్ల పిల్లలు, ఏప్రిల్ 2, 2019 నుంచి మార్చి 31, 2020 మధ్య జన్మించి ఉండాలి. స్టేట్ సిలబస్ పాఠశాలల్లో చదవాలనుకునే విద్యార్థులు.. 2019 జూన్ 2 నుంచి 2020 మే 31 మధ్య జన్మించి ఉండాలి. బలహీన వర్గాల బీసీ, మైనారిటీ, ఓసీ గ్రామీణ కుటుంబాల వార్షిక ఆదాయం రూ.1.20 లక్షలుగా నిర్ణయించారు.. అదే పట్టణ ప్రాంతాల వారికి రూ.1.44 లక్షలు మించకూడదు. చదువుకోవాలనే ఆసక్తి ఉండి, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఇది మంచి అవకాశం అని తెలిపారు అధికారులు. కొన్ని ప్రత్యేక కేటగిరీల వారికి ఈ అవకాశం ఉంది. అనాథ పిల్లలు, హెచ్ఐవీతో బాధపడుతున్న పిల్లలు, దివ్యాంగులు దీనికి అర్హులు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల పిల్లలు కూడా అర్హులే. అలాగే, తక్కువ ఆదాయం ఉన్న ఓసీ కుటుంబాల పిల్లలు కూడా దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు. నచ్చిన పాఠశాలలో సీట్లు ఉన్నాయో లేదో తెలుసుకోవడానికి పాఠశాల, సచివాలయం, ఇంటర్నెట్, ఎంఈవో కార్యాలయం లేదా మీ సేవ కేంద్రాలను సంప్రదించవచ్చు. ఎంపికైన వారి పేర్లను ఎస్ఎంఎస్ ద్వారా తెలుపుతారు. ఒక కిలోమీటరు పరిధిలో ఉన్న దరఖాస్తులను మొదట పరిశీలిస్తారు. ఆ తరువాత 5 కి.మీ పరిధిలో ఉన్న దరఖాస్తులను పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్నవారిలో ఎంపికైన అభ్యర్థుల జాబితాలను వారి మొబైల్స్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది. ప్రస్తుతం ఉంటున్న అడ్రస్ ప్రూఫ్ కోసం తల్లిదండ్రుల ఆధార్, ఓటరు కార్డు, రేషన్ కార్డు లేదా ఇతర పత్రాలు, పిల్లల వయస్సు ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 12 నుంచి 20వ తేదీ లోపు www.cse.ap.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు.

# ఏపీ డ్వాక్రా మహిళలకు బంపరాఫర్..

## రూ.10 లక్షలు కట్టొద్దు, ఐదుగురు కలిసి రూ.2 లక్షలు కడితే చాలు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా రైతుల కోసం సరికొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది! స్త్రీనిధి, బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తూ, పంట పొలాల్లో పురుగు మందుల పిచికారీకి డ్రోన్లను రాయితీపై అందిస్తోంది. శిక్షణ పొందిన మహిళలు ఈ డ్రోన్లను ఉపయోగించి వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నారు. దీని ద్వారా మహిళలు ఆదాయం పెంచుకోవచ్చు. ఈ పథకం వెనుక అసలు లక్ష్యం ఏమిటి? మహిళా రైతులు దీనిని ఎలా సద్వినియోగం చేసుకుంటారు? %ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు తీపికబురు చెప్పింది.. స్త్రీనిధి, బ్యాంకు లింకేజీల ద్వారా రుణాలు ఇస్తోంది. ఇప్పుడు పంట పొలాల్లో పురుగు మందులు పిచికారీ చేయడానికి డ్రోన్లను రాయితీపై ఇవ్వాలని నిర్ణయించింది. దీనికోసం మండలాల వారీగా మహిళలను ఎంపిక చేస్తున్నారు. ఎంపికైన మహిళలకు డ్రోన్ల నిర్వహణపై శిక్షణ ఇస్తారు. చాలామంది రైతులు వరి, కూరగాయలు పండిస్తారు.. ఈ పంటలకు తెగుళ్లు వస్తే పురుగు మందులు పిచికారీ చేయడానికి మహిళలకు డ్రోన్లు ఉపయోగపడతాయి. అందుకే మహిళలకు డ్రోన్ల నిర్వహణపై శిక్షణ ఇస్తారు. డ్రోన్ల నిర్వహణపై ఆసక్తి చూపించినవారి పేర్లను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్డీఏ) అధికారులు వారి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), ప్రభుత్వానికి పంపిస్తారు. అప్పుడు డ్రోన్ ధర రూ. 10 లక్షలు కాగా, ప్రభుత్వం రూ. 8 లక్షల రాయితీ ఇస్తుంది. మిగిలిన రూ. 2 లక్షలను స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ ద్వారా మహిళా సంఘాలకు ఇస్తారు. ఐదుగురు కలిసి ఈ రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది.. ఆ డబ్బుల్ని కూడా రుణం తీసుకోవచ్చు. కేంద్రం వ్యవసాయానికి డ్రోన్లను సరఫరా చేస్తుంది. వివిధ కంపెనీలను ఎంపిక చేసి రాష్ట్రాలకు పంపుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు డీహెచ్–ఏజీ–ఈ10 రకం డ్రోన్లు రానున్నాయి. వీటి బరువు తక్కువగా ఉంటుంది.. బ్యాటరీతో పనిచేస్తాయి. వ్యవసాయంలో డ్రోన్ల వాడకం రైతులకు లాభదాయకం అంటున్నారు అధికారులు. ఆదాయం పెరగడంతో పాటు ఆరోగ్యంపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవు అంటున్నారు. డ్రోన్ల ద్వారా మందులు పిచికారి చేయడం సురక్షితమని.. మాన్యువల్‌గా పిచికారి చేయడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు తప్పుతాయంటున్నారు. అలాగే డ్రోన్లతో మందుల వినియోగం కూడా తగ్గుతుందని చెబుతున్నారు. డ్రోన్ల వాడకం రైతులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది అంటున్నారు. డ్రోన్లతో పిచికారి చేస్తే రసాయనాల వాడకం 10% వరకు తగ్గుతుంది. ఒక ఎకరాకు 5–7 నిమిషాల్లో పిచికారి చేయవచ్చని చెబుతున్నారు. రైతులు డ్రోన్లను అద్దెకు ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు అంటున్నారు. ప్రస్తుతం చాలా చోట్ల ఎకరానికి రూ.500 చొప్పున అద్దె వసూలు చేస్తున్నారట. ఇటు డ్వాక్రా మహిళలకు ఉపాధితో పాటుగా అటు రైతులకు ఉపయోగంగా ఉంటుంది అంటున్నారు. అంతేకాదు రైతులకు కూడా వీటిని గంతలో అందజేశారు.. రైతులు ఐదుగురు కలిసి రాయితీపై తీసుకునేలా ప్లాన్ చేశారు. వారికి కూడా ఇలాగే అవకాశం కల్పించారు.. జూన్, జులై నెలల్లో ఛాన్స్ ఇచ్చారు. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా డ్వాక్రా మహిళలకు అవకాశం కల్పించింది ఏపీ ప్రభుత్వం.. దరఖాస్తు చేసుకునన్న వారికి డ్రోన్లు అందిస్తున్నారు.. మరిన్ని వివరాల కోసం సెర్ప్, మండల వ్యవసాయశాఖ అధికారుల్ని సంప్రదించొచ్చు.

# ‘సుధార్’ మార్ట్ గురించి తెలుసా..

## మార్కెట్‌లో కంటే తక్కువ ధరకే వస్తువులు, పండ్లు, కూరగాయలు




అమరావతి : ఏపీ ప్రభుత్వం జైళ్ల శాఖ ఆధ్వర్యంలో ‘సుధార్ మార్ట్’ను ప్రారంభించింది. విశాఖపట్నం సెంట్రల్ జైలులో ఖైదీల జీవితాల్లో మార్పు కోసం జైళ్ల శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఇక్కడ ఖైదీలు తయారుచేసిన వస్తువులు, కూరగాయలు తక్కువ ధరలకే లభిస్తాయి. దుప్పట్లు, బెడ్షీట్లు, బ్లీచింగ్ పౌడర్, కేకులు, కూరగాయలు వంటివి మార్కెట్ ధరల కంటే తక్కువకు అందుబాటులో ఉన్నాయి. ఈ మార్ట్ ద్వారా వచ్చే డబ్బును ఖైదీల సంక్షేమానికి ఉపయోగిస్తున్నారు. సుధార్ మార్ట్ పేరు ఎప్పుడైనా విన్నారా.. కూరగాయల నుంచి కేకుల వరకు.. దుప్పట్ల నుంచి బ్లీచింగ్ పౌడర్ వరకు ఇక్కడ చాలా తక్కువ ధరకే దొరుకుతాయి. ఆంధ్రప్రదేశ్ జైళ్లశాఖ తీసుకున్న ఈ నిర్ణయం మంచి ఫలితాలను ఇస్తోంది. విశాఖపట్నంలోని సెంట్రల్ జైల్లో ఖైదీల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు జైళ్ల శాఖ అడుగులు వేస్తోంది. శిక్షపడిన ఖైదీలకు వృత్తి విద్యల్లో శిక్షణ ఇస్తున్నారు.. వారు తయారుచేసిన వస్తువులు, పండించిన కూరగాయలను, పండ్లను జైలు అవసరాలకు వాడుతున్నారు. మిగిలిన వాటిని ‘సుధార్ మార్ట్’ ద్వారా తక్కువ ధరలకు స్థానికులకు అమ్ముతున్నారు. విశాఖపట్నంలో ‘సుధార్ మార్ట్’ పేరుతో షాపు ప్రారంభించారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుంది. ఇక్కడ బయటి వ్యక్తులు కూడా వచ్చి తమకు కావలసిన వస్తువులను కొనుక్కోవచ్చు. ఈ షాపులో ఖైదీలు తయారు చేసిన వస్తువులు తక్కువ ధరలకే లభిస్తాయి. సుధార్ మార్ట్‌లో పెద్ద సైజు దుప్పట్లు, బెడ్షీట్లు, బొంతలు, కాటన్ టవల్స్, నార సంచులు, డోర్ మ్యాట్లు లభిస్తాయి. వీటితో పాటుగా జైల్లో తయారు చేసిన ఫినాయిల్, బ్లీచింగ్ పౌడర్ వంటి వస్తువులు ఉంటాయి. ఇక బేకరీకి సంబంధించిన కేకులు, పఫ్లు, రొట్టెలు, బిస్కెట్లు, స్వీట్లు కూడా ఇక్కడ లభిస్తాయి. ఇంకా ముఖ్యంగా తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు చాలా తక్కువ ధరలకే అందుబాటులో ఉన్నాయి. టమోటా, ఆగాకరకాయ, దొండకాయ, వంకాయ, కాకరకాయ, ఆనపకాయ, బెండకాయ, మునగకాయలు, బీరకాయ, పొట్లకాయ, క్యారెట్, బీట్రూట్, చిక్కుడు కాయ, ముల్లంగి వంటి కూరగాయలు ఇక్కడ దొరుకుతాయి. ఈ కూరగాయల ధరలు బయటి మార్కెట్లో కంటే తక్కువగా ఉన్నాయి. ఈ మార్ట్ ద్వారా వచ్చే డబ్బును ఖైదీల సంక్షేమం కోసం ఉపయోగిస్తున్నారు. ఖైదీల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి జైళ్ల శాఖ ఈ కార్యక్రమాలు చేస్తోంది. ఖైదీలకు వస్తువుల తయారీలో శిక్షణ ఇస్తున్నారు. కూరగాయలు, వస్తువుల తయారీ మాత్రమే కాదు.. కంప్యూటర్, వాహనాల మెకానిక్, వెల్డింగ్ వంటి కోర్సుల్లో కూడా శిక్షణ ఇస్తున్నారు. చదువుకోవాలనుకునే వారికి దూరవిద్య ద్వారా పరీక్షలు రాయిస్తున్నారు. శిక్షా కాలం వృథా కాకుండా, విడుదల తర్వాత జీవితం సాఫీగా సాగేలా ప్లాన్ చేస్తున్నారు.. మంచి భవిష్యత్తును అందించడానికి కృషి చేస్తున్నారు. జైళ్లశాఖ చేస్తున్న ఈ వినూత్న ప్రయోగం సత్ఫలితాలను ఇస్తుందనే చెప్పాలి.. ఇవి మాత్రం కాదు.. జైళ్లశాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లు కూడా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఖైదీల్లో సత్ప్రవర్తన తీసుకొచ్చేందుకు ఇలా సరికొత్త ఆలోచనలు చేస్తున్నామని చెబుతున్నారు అధికారులు.


## అల్పపీడనం ముప్పు.. తెలుగు రాష్ట్రాలకు భారీ వర్షసూచన



హైదరాబాద్: హైదరాబాద్‌ని మరోసారి భారీ వర్షం పలకరించింది. కూకట్‌పల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్, జగద్గిరిగుట్ట, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్, దుండిగల్, సనత్‌నగర్, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బోయిన్‌పల్లి, అల్వాల్, ప్యాట్నీ, చిలకలగూడ, కోఠి, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్ ప్రాంతాల్లో వర్షం పడింది. పలుచోట్ల వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోయింది. కొన్నిచోట్ల ట్రాఫిక్ జామ్ అవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కోకాపేట్, మణికొండలో భారీ వర్షం కురిసింది. దీంతో మాన్సూన్ బృందాలు అప్రమత్తమయ్యాయి.హైదరాబాద్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో పాతబస్తీలో పురాతన భవనం కుప్పకూలింది. పాతబస్తీ హుస్సేని ఆలంలో 114 ఏళ్ల ఈ పురాతన భవనం కూలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం బోయపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో వర్షపునీరు చేరడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు.ఎల్లుండి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండడంతో, తెలంగాణకు నాలుగు రోజుల పాటు వర్ష సూచన చేసింది ఐఎండీ. మంగళవారం నాడు తెలంగాణలో 12 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది వాతావరణ శాఖ. బుధవారం నాడు తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, గంటకు 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే చాన్స్ ఉందని తెలిపింది.ఇక ఏపీలోని పలు జిల్లాలకు వర్ష సూచన జారీ చేసింది ఐఎండీ. పల్నాడు, బాపట్ల, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, కోనసీమ, తూర్పుగోదావరి, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో భారీ వర్షాలతో పాటు గంటకు 40–50కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.కర్నూలు జిల్లా అస్పరి మండలంలో భారీ వర్షంతో తుమ్మలవాగు పొంగుతోంది. వలగొండ గ్రామంలోకి వరద నీరు చేరడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇళ్లలోకి వర్షం నీరు చేరడంతో అవస్థలు పడుతున్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరులో భారీ వర్షాలతో మారుతి నగర్, హాజీ నగర్ జలమయం అయ్యాయి. ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీటితో జనం నానా అవస్థలు పడుతున్నారు. వీపనగన్న గ్రామంలోకి వర్షపు నీరు భారీగా చేరింది. అత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని వెలుగోడు, ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి మండలాల్లో భారీ వర్షం కురిసింది. వెలుగోడు దగ్గర మంచినీళ్లవాగు పొంగి పొర్లుతోంది. దీంతో వెలుగోడు, రేగడగూడురు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచి పోయాయి. బనగానపల్లె కోవెలకుంట్ల, అవుకు, సంజామల ప్రాంతాల్లో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి.నంద్యాల జిల్లా మిడుతూరు మండలం జలకనూరు గ్రామంలో చెరువుకు గండి పడడంతో..పంట పొలాలు నీట మునిగాయి. చెరువుకట్ట తెగి వరద ఊరి మీద పడుతుందేమో అనే భయంతో గ్రామస్తులు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో..భారీ వర్షాల ధాటికి కోడుమూరు టౌన్‌లో తెల్లవారుజామున ఓ ఇల్లు కూలిపోయింది. అయితే ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఇక విశాఖ ఏజెన్సీ చింతపల్లిలో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయి.

## ప్రభుత్వ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు..

### క్లాస్‌లో విద్యార్థుల సంఖ్య తెలిస్తే అవాక్కవ్వాల్సిందే!




అమరావతి :రాష్ట్ర విద్యా వ్యవస్థలో ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులతో రాష్ట్రంలో ప్రభుత్వ స్కూల్‌లలో అడ్మిషన్‌ను పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలకు బడి తెరిచిన నాటి నుంచి ప్రతి రోజు సిఫారసు లేఖలతో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను బడిలో చేర్చుకోవాలని క్యూ కడుతున్నారు. ఇప్పటికే 6 నుంచి పదో తరగతి వరకు పాఠశాలలో 1,725 మంది విద్యార్థులు ఉన్నారు. ఒక్కో గదిలో 120 మందికి పైగా విద్యార్థులు కూర్చుంటున్నారు. ఈ నేపథ్యంలో స్కూల్‌లో విద్యార్థులకు చోటు చాలక పోవడంతో స్కూల్ బయటన నో అడ్మిషన్ బోర్డు పెట్టారు.కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో సమూలమైన మార్పులు చేసి సన్న బియ్యంతో విద్యార్థులకు భోజనం వడ్డించడం తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్న అంతమందికి రూ.15 వేలు జమ చేయడంతో ప్రభుత్వ పాఠశాలలకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. ఆ పాఠశాలకు ఏటా పదవ తరగతి ఉత్తీర్ణత శాతం పెరుగుతుండడం ఉపాధ్యాయులు, క్రమశిక్షణతో బోధన చేస్తుండడం, %చీజజ% , క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుండడంతో తల్లిదండ్రులు ఆ పాఠశాలలో చేర్చేందుకు ఆసక్తి కనపరుస్తున్నారు.

**450 పైగా అడ్మిషన్లు..**

రాష్ట్రంలో అత్యధికంగా విద్యార్థులు చదువుతున్న పురపాలక పాఠశాలల్లో ఆదోని పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల ఆరో తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు చదువుతున్నారు. 2025- 26 విద్యా సంవత్సరానికి 450 పైగా అడ్మిషన్లు చేసుకున్నారు. ఒక్క ఆరో తరగతి లోని 298 పైగా అడ్మిషన్లు అయ్యాయి. ఒక్కో తరగతి గదిలో 120 మందికి పైగా విద్యార్థులు కూర్చుంటున్నారు. తరగతి గదిలో కూర్చోడానికి కూడా స్థలం లేక కొంతమంది నేలపైనే కూర్చొని పాటలు వింటున్నారు.

**మంత్రి నారా లోకేష్ అభినందనలు**

అయితే నెహ్రూ మెమోరియల్ హైస్కూల్లో నో అడ్మిషన్ల బోర్డులు పెట్టడంపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ స్పందించారు. 1725 మంది విద్యార్థులున్న ఈ హైస్కూలులో ఈ ఏడాది అన్ని తరగతుల్లో 400 మందికి పైగా కొత్త విద్యార్థులు చేరడం ప్రభుత్వ విద్య పట్ల ప్రజల్లో పెరుగుతున్న నమ్మకానికి నిదర్శనమని ఆయన అన్నారు.%-%నో అడ్మిషన్ బోర్డు పెట్టి, అడ్మిషన్స్ క్లోజ్ చేశామని తల్లిదండ్రులకు నచ్చజెపుతున్నా, మా పిల్లాడి ఒక్కడిని చేర్చుకోండి సార్%-% అని బతిమాలుతుంటే కాదనలేకపోతున్నామని చెబుతున్న హెడ్మాస్టర్ ఫయాజుద్దీన్, టీచర్లు, సిబ్బందికి హృదయపూర్వక కృతజ్ఞతలు అంటూ మంత్రి ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రంలోని ప్రతి స్కూలులో ఇలాగే నో అడ్మిషన్ బోర్డులు కనిపించాలని.. తల్లిదండ్రుల్లో ప్రభుత్వ విద్య పట్ల నమ్మకం కల్పించిన ఉపాధ్యాయులే ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీర్చిదిద్దే రథసారధులు అని ఆయన అన్నారు.

## త్రివర్ణ పతాకంలోని మూడు రంగులు, అశోక చక్రం ఏ సందేశాన్ని ఇస్తాయో తెలుసా



అమరావతి : స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాన్ని ప్రతి ఏడాది ఆగస్టు 15 న జరుపుకుంటాం. ఈ రోజు మన దేశానికి ఒక చారిత్రాత్మక రోజు. 1947లో ఈ రోజున మన దేశం బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొందింది. ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధానమంత్రి ఎర్రకోటపై జెండాను ఎగురవేసి.. దేశ స్వాతంత్యం సమరయోధులను తలచుకుని నివాళులు అర్పిస్తారు. దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.భారత దేశ జాతీయ జెండా త్రివర్ణ పతాకం. ఇది మన స్వాతంత్ర్యానికి చిహ్నం. దీనిలో మూడు రంగులున్నాయి. కాషాయం, తెలుపు , ఆకుపచ్చ రంగులతో పాటు అశోక చక్రం ప్రత్యేకమైన సందేశాన్ని అందిస్తాయి. త్రివర్ణ పతాకంలోని మూడు రంగులకు ఉన్న అర్ధం ఏమిటో తెలుసుకుందాం.త్రివర్ణ పతాకం ఏ సైజ్ లో ఉండాలంటే త్రివర్ణ పతాకం పొడవు .. వెడల్పు 3:2 నిష్పత్తిలో ఉండాలి. దీనికి మూడు రంగులు సమానంగా ఉండాలి. మధ్యలో అశోక చక్రం ఉంటాయి. అశోక చక్రం నీలం రంగుతో మధ్య భాగంలో 24 గీతలతో ఉంటుంది.కాషాయం రంగు అర్థం త్రివర్ణ పతాకం పైభాగంలో కాషాయ రంగు ఉంటుంది. ఈ రంగు దేశ బలం , ధైర్యాన్ని చూపుతుంది. ఇది మన దేశ వీరుల ధైర్యానికి చిహ్నం. ఈ రంగు త్యాగం , దేశభక్తికి చిహ్నంగా కూడా పరిగణించబడుతుంది.తెలుపు రంగుకి అర్థం త్రివర్ణ పతాకంలోని తెలుపు రంగు శాంతి, సత్యానికి చిహ్నంగా పరిగణించబడుతుంది. ఈ రంగు భారతదేశం శాంతిని ప్రేమించే దేశమని , అహింసను నమ్ముతుందని చూపిస్తుంది. ఈ తెలుగు రంగు మధ్యలో ఉన్న చక్రాన్ని ధర్మ చక్రం లేదా అశోక చక్రం అని అంటారు. ఇది మన దేశ నిరంతర పురోగతికి చిహ్నం.ఆకుపచ్చ రంగు అర్థం త్రివర్ణ పతాకంలోని మూడవ రంగు ఆకుపచ్చ రంగు. మన దేశ పచ్చదనం, అభివృద్ధికి చిహ్నం. భారతదేశం వ్యవసాయ దేశం. ఈ త్రివర్ణ పతాక రంగు వ్యవసాయం , పచ్చదనం ప్రాముఖ్యతను మనకు గుర్తు చేస్తుంది.అశోక్ చక్రం ప్రత్యేకత ఏమిటి? త్రివర్ణ పతాకంలోని తెల్లని రంగు మధ్యలో ఉన్న ముదురు నీలం రంగు వృత్తాన్ని అశోక చక్రం అంటారు. ఇది అశోక స్తంభంపై ఉన్న వృత్తం నుంచి తీసుకున్నారు. దీని లోపల 24 గీతలు ఉంటాయి. ఇవి రోజులోని 24 గంటలను సూచిస్తాయి. ఈ గీతల్లో ప్రతి ఒక్కటి ఒక ప్రత్యేకమైన విలువను సూచిస్తుంది. సత్యం, ధర్మం, శాంతి, అహింస వంటివి. అశోక చక్రం నిరంతరం ముందుకు సాగమని బోధిస్తుంది.త్రివర్ణ పతాకానికి ఎప్పుడు జాతీయ హోదా వచ్చిందంటే ఈ త్రివర్ణ పతాకాన్ని పింగళి వెంకన్న రుపొందించారు. 1947 జూలై 22న రాజ్యాంగ సభ త్రివర్ణ పతాకానికి భారత జాతీయ జెండా హోదాను ఇచ్చింది. మన త్రివర్ణ పతాకం మన దేశ గర్వం , స్వాతంత్ర్యానికి చిహ్నం. అందుకే త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసే సమయంలో అనేక నియమాలను పాటిస్తారు. గౌరవంగా ఎగురవేస్తారు.

## మరో పాకిస్థానీ నుంచి ఇండియాకు యుద్ధ బెదిరింపులు..!




అమరావతి :మన దేశానికి.. పాకిస్తాన్ యుద్ధ బెదిరింపులు జారీ చేస్తూనే ఉంది. ఈ సారి పాక్ రాజకీయ నాయకుడు బిలావల్ భుట్టో ఆపరేషన్ సిందూర్ గురించి ఇండియాను హెచ్చరించాడు. ఏప్రిల్ 22 పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత దశాబ్దాల నాటి సింధు జల ఒప్పందాన్ని భారత ప్రభుత్వం నిలిపివేసింది. పాకిస్తాన్ మాజీ విదేశాంగ మంత్రి భారతదేశం పాకిస్తాన్‌కు భారీ నష్టం కలిగించిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ఏకమై ఉండాలని అన్ని పాకిస్తానీలకు పిలుపునిచ్చాడు.నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత ప్రభుత్వం తీసుకున్న చర్యలు పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం కలిగించాయి. ప్రధాని మోదీకి, ఈ దురాక్రమణలకు వ్యతిరేకంగా మనం ఐక్యంగా నిలబడటం అవసరం అని సింధ్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భుట్టో అన్నాడు. సింధు జల ఒప్పందాన్ని భారత్ ఇలాగే నిలిపివేస్తే, పాకిస్తాన్ యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం ఉండదని ఆయన హెచ్చరించాడు. మీరు (పాకిస్తానీయులు) ఆరు నదులను తిరిగి పొందేంత బలంగా ఉన్నారు. భారతదేశం ఈ మార్గంలో కొనసాగితే, మన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి యుద్ధంతో సహా అన్ని ఎంపికలను పరిగణనలోకి తీసుకోవడం తప్ప మనకు వేరే మార్గం ఉండదు అని అన్నాడు.మేం యుద్ధాన్ని ప్రారంభించలేదు. కానీ మీరు సిందూర్ లాంటి దాడి చేయాలని ఆలోచిస్తుంటే, పాకిస్తాన్‌లోని ప్రతి ప్రావిన్స్ ప్రజలు మీతో పోరాడటానికి సిద్ధంగా ఉన్నారని తెలుసుకోండి, ఇది మీరు కచ్చితంగా ఓడిపోయే యుద్ధం. మేం తలవంచం అని భుట్టో పేర్కొన్నాడు. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అణు యుద్ధం గురించి హెచ్చరించిన ఒక రోజు తర్వాత భుట్టో ఈ వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

## మీరు మనుషులేనా.. మహాకవి గురజాడ ఇంట్లో ఆకతాయిల చిల్లరచేష్టలు.. విలువైన పుస్తకాలను..



అమరావతి : మహాకవి గురజాడ అప్పారావు ఇంట్లో మద్యం మత్తులో ఆకతాయిలు భీభత్సం సృష్టించారు. గురజాడ అప్పారావు నివాసం ఒక చారిత్రక స్థలంగా ఆర్కియాలజీ శాఖ పర్యవేక్షిస్తుంది. గురజాడ నివాసానికి తెలుగు సాహితీ ప్రపంచంలో ఒక ప్రత్యేక స్థానం ఉంది. విజయనగరం కోట జంక్షన్ లో ఉన్న గురజాడ నివాసంలో ఆయన వాడిన వస్తువులతో పాటు ఆయన రచించిన ప్రసిద్ధ రచనలు అందుబాటులో ఉంటాయి. అంతేకాకుండా ఆయన పై అధ్యయనం చేసిన పుస్తకాలు, రచనలు, పలు భాషల్లోకి అనువదించిన పుస్తకాలతో పాటు పలు కీలక పత్రాలు కూడా ఉంటాయి. ఆయన రచించిన ప్రసిద్ధ నాటకం కన్యాశుల్కం వంటి అనేక రచనలకు ఈ నివాసమే జన్మస్థలంగా నిలిచింది.అంతటి ఘన చరిత్ర ఉన్న గురజాడ నివాసంలో ఆకతాయిలు మద్యం మత్తులో ఇంటి ప్రహరీ గోడ దూకి వెనుక వైపు ఉన్న తలుపులు పగలగొట్టి లోపలకి ప్రవేశించారు. అనంతరం ఇంట్లో ఉన్న గురజాడ విలువైన వస్తువులను, ముఖ్యంగా ఆయన రాసిన రచనలు, పుస్తకాలతో పాటు ఇతర సాహిత్య సంపదను ధ్వంసం చేశారు. ఈ ఘటనలో గురజాడ రచనలతో పాటు, ఆయన వాడిన కొన్ని వ్యక్తిగత వస్తువులు కూడా నాశనమైనట్లు తెలుస్తోంది.ఇదే విషయం ఇప్పుడు గురజాడ అభిమానులతో పాటు సాహితీవేత్తలను సైతం తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. గురజాడ ఇల్లు చారిత్రక స్థలంగా గుర్తించబడినప్పటికీ తగిన భద్రతా ఏర్పాట్లు లేకపోవడమే ఈ ఘటనకు ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ఈ ఇంటిని ఆర్కియాలజికల్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించినప్పటికీ సరైన నిర్వహణ, భద్రతా చర్యలు లేకపోవడం వల్ల తరుచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని.. సాహితీవేత్తలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.గతంలో కూడా ఈ ఇంట్లో చోరీలు ఘటనలు జరిగాయి. కావున ఇప్పటికైనా గురజాడ నివాసానికి పటిష్టమైన భద్రత చర్యలు కల్పించాలని గురజాడ అభిమానులు, కుటుంబసభ్యులు గురజాడ ఇందిరా శ్రీనివాస్ కోరుతున్నారు. అయితే గురజాడ నివాసానికి పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను కలిసి వినతిపత్రం ఇచ్చిన రోజే ఈ ఘటన చోటుచేసుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

## పదో తరగతి విద్యార్థులకు అలర్ట్.. మార్కుల విధానంపై విద్యాశాఖ కీలక నిర్ణయం..



అమరావతి :ఈ సంవత్సరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాశాఖ కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. పరీక్షల మార్కుల విషయంలో ఈ సారి కూడా పాత విధానాన్నే కంటిన్యూ చేస్తామని తెలిపింది. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. 100 మార్కుల సబ్జెక్టులో 80 మార్కులు మెయిన్ పరీక్షకు అంటే.. వార్షిక పరీక్ష 80 మార్కులకు నిర్వహించనున్నారు. ఇక మిగిలిన 20 మార్కులు ఇంటర్నల్ పరీక్షల ద్వారా కేటాయిస్తారు. అంటే పాఠశాల టీచర్లే ఆయా సబ్జెక్టులకు 20 మార్కులను ఇంటర్నల్ మార్క్స్ కింద వేస్తారు.%తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షల కోసం ఎదురు చూస్తున్నారు. గత ఏడాది నవంబర్‌లో విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇంటర్నల్ మార్కులను ఎత్తేశామని తెలిపింది. కానీ ఇటీవల ఢిల్లీలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి నిర్వహించిన వర్క్‌షాప్‌లో విద్యా శాఖ తీసుకున్న ఈ నిర్ణయంపై పలు ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడింది.చివరకు పదో తరగతి పరీక్షల విధానంపై తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఇంటర్నల్ మార్కులను రద్దు చేయాలనే ఆలోచనను వాయిదా వేసింది. దీంతో విద్యార్థులకు ఈ సంవత్సరం కూడా పాత పద్ధతిలోనే పరీక్షలు జరుగుతాయి. 80 మార్కులకు రాత పరీక్ష, 20 మార్కులకు ఇంటర్నల్ మార్క్స్ ఉండనున్నాయి. ఈ నిర్ణయం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ బోర్డు ఆగస్టు 11న ఉత్తర్వులు జారీ చేసింది.ఇలా 2025-26 విద్యా సంవత్సరంలో పాత విధానాన్నే అమలు చేస్తామని తెలిపింది. 'గతంలో జారీ చేసిన ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాం' అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మార్పులను వెంటనే అమలు చేయాలని హైదరాబాద్, వరంగల్ ఆర్డీజేలకు, అన్ని డిఇఓలకు ఆదేశాలు జారీ చేశారు. డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపారు.అయితే.. ఉపాధ్యాయ సంఘాలు ఈ నిర్ణయంపై వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఇలా చేసిందని ఆరోపిస్తున్నారు. ఇంటర్నల్ మార్కుల వల్ల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నష్టం జరుగుతుందని వారు అంటున్నారు.ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఈ మార్కులు సులభంగా వస్తాయని వారి వాదన. కానీ.. ఈ విధానం కొనసాగడం వల్ల విద్యార్థులకు పరీక్షల్లో ఒత్తిడి తగ్గుతుందని విద్యా నిపుణులు చెబుతున్నారు. ప్రతీ ఏడాది పదో తరగతి పరీక్షలు మార్చి నెలలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే వార్షిక పరీక్షలకు ఇంకా సమయం ఉండటంతో ఇప్పటి నుంచే మంచి మార్కులు తెచ్చుకునేందుకు కసరత్తు ప్రారంభించారు విద్యార్థులు.

# "India's ethanol journey is unstoppable"

Participating in a Fireside Chat Session at the Pioneer Biofuels 360° Summit, Minister of Petroleum and Natural Gas, Hardeep Singh Puri stated that ethanol blending is all about empowering Annadatas by turning them into UrjadatasDispelling misinformation and false narratives surrounding ethanol-blended fuel, Minister of Petroleum and Natural Gas Hardeep Singh Puri, on the occasion of "World Biofuel Day", emphasised that there has not been a single case of engine failure or breakdown reported since E20 became a base fuel over the last 10 months.Emphasising the far-reaching benefits of ethanol blending, particularly E20 Puri highlighted its transformative impact on the country's energy landscape. Citing Brazil's example, he said the country has run on E27 for years without any issues.Some lobbies with vested interests are actively attempting to create confusion and derail India's ethanol revolution. However, such efforts will not succeed. The E20 transition is already firmly underway, backed by strong policy support, industry readiness, and public acceptance — and there is no turning back.Elaborating on the benefits of E20, the Minister said it results into reduction in greenhouse gas emissions, improves air quality, enhances engine performance, and has already led to over `1.4 lakh crore in foreign exchange savings. He pointed out that 2G ethanol refineries in Panipat and Numaligarh are converting agricultural residues like parali and bamboo into ethanol, providing a win-win solution for clean fuel, pollution control, and farmer income. He further highlighted the remarkable growth of maize-based ethanol — from 0 per cent in 2021–22 to 42 per cent this year — calling it a transformational shift.Responding to a question by The Pioneer printer and publisher Kushan Mitra, on the success of the Ethanol Blended Petrol (EBP) programme, Puri highlighted that ethanol blending gained serious momentum only after 2014, when Prime Minister Narendra Modi assumed office. In 2014, ethanol blending was merely 1.53 per cent.Puri said by 2022, India achieved 10 percent blending, five months ahead of schedule. The original target of 20 percent blending (E20) by 2030 was advanced to 2025 and has already been achieved in the current Ethanol Supply Year (ESY). This success, the Minister noted, was made possible through sustained policy reforms such as guaranteed pricing for ethanol, allowing multiple feedstocks, and rapidly expanding distillation capacity across the country.On the issue of Flex-Fuel Vehicles (FFVs), Puri said that the Indian automobile industry has already demonstrated its capability.Indian OEMs have begun rolling out prototypes for E85-compatible vehicles. Continuous consultations have been held with the Society of Indian Automobile Manufacturers (SIAM) and other major auto manufacturers, and the direction is clear — progressively moving towards higher ethanol blends."There has not been a single case of engine failure or breakdown since E20 became a base fuel 10 months ago. Look at Brazil — they've run on E27 for years without issues," Puri stated.The Minister said Ethanol Blending Roadmap (2020–25) has laid a strong foundation, and the successful rollout of E20 — five years ahead of target — demonstrates both industry readiness and consumer acceptance. The country will now gradually scale towards E25, E27, and E30 in a phased, calibrated manner with the support of BIS standards and fiscal incentives.Puri stressed that ethanol blending is not just about mixing fuel — it is about empowering Annadatas by turning them into Urjadatas, reducing crude imports, saving foreign exchange, creating green jobs, and honouring India's climate commitments. Over the past 11 years, ethanol procurement has enabled `1.21 lakh crore income to farmers, reduced crude imports by 238.68 lakh metric tons, and saved `1.40 lakh crore in foreign exchange.Speaking about India's efforts in Sustainable Aviation Fuel (SAF), Puri said the Ministry is working closely with oil marketing companies, airlines, and global technology partners to develop and scale up SAF. Like ethanol, India will adopt a phased approach to SAF adoption. A blending mandate has already been initiated, with a target of one percent blending for international flights by 2027, increasing to 2 percent by 2028, and scaling further as supply stabilises. He also cited the example of the Indian Oil Corporation Ltd. Refinery in Panipat, which is using used cooking oil to produce SAF — showcasing India's innovative and sustainable pathway forward.Further Puri said India already have 113 compressed biogas (CBG) plants operating and another 73 under construction. If you look at the car models coming onto the market, many new ones are CNG-compatible. So that's a success story.Puri pointed to India's liquefied petroleum gas (LPG) distribution as another example of progress in energy access. Today, we are running against all statistics. We have 33.5 crore LPG connections in the country, including 10.5 crore under the Ujjwala Yojana, yet we still import about 60 per cent of our LPG.While acknowledging the import dependency, Puri reaffirmed that the country is taking decisive steps to increase domestic production. Yes, our production is going up by 18 per cent per year, but even there we are still importing around 50 per cent, he said.Minister Puri stressed on the country's commitment to Atmanirbhar Bharat or self-reliant India. A country like India, which has these challenges, is moving in the direction of self-sufficiency, but it's going to take time," he stated. "Meanwhile, we will

# Seven killed as wall collapses in Delhi's Jaitpur amid heavy rains

Seven people were killed when a wall collapsed near Mohan Baba Mandir in Jaitpur amid heavy rains in the national capital on Saturday morning, police said.While the Delhi Fire Service (DFS) earlier claimed that eight people had died in the incident, police later stated that seven victims were confirmed dead and one injured person was undergoing treatment.According to DFS officials, the department received a call regarding the wall collapse at 9:16 a.m. Three fire tenders, along with police teams, rushed to the spot. The downpour, which began late Friday night around 11 pm, had lashed several parts of Delhi-NCR, and the India Meteorological Department had issued a red alert for Saturday.Police said the PCR received the first call about the collapse at 9:13 a.m., with the caller stating in Hindi, "Badi deewar gir gayi hai," and that four to five persons were trapped under the debris.A senior police officer said that upon receiving the call, the Station House Officer (SHO) of Jaitpur, along with all available staff, immediately reached the site carrying ropes and other rescue tools."Rescue operations were initiated without delay. Additional DCP (South-East) Aishwarya Sharma and ACP Ravishankar also arrived to oversee the operations," the officer said.The officer added that the wall was broken through to rescue those trapped. Eight persons were pulled out and rushed to the AIIMS Trauma Centre and Safdarjung Hospital."Of the eight, seven — including three men, two women, and two minor girls — succumbed to their injuries during treatment. The injured person, identified as Hasibul (27), son of Khushana, a resident of Gangadhari, Jortalapara in West Bengal's Murshidabad district, is undergoing treatment at Safdarjung Hospital's trauma centre," said the officer.Police said a thorough search was carried out by the Delhi Fire Service and National Disaster Response Force (NDRF) teams, but no other persons were found under the debris.The exact cause of the wall collapse is yet to be ascertained. However, officials pointed to the possibility of waterlogging and soil weakening due to the overnight heavy rainfall.A senior DFS official said, "The intensity of the rain since Friday night has been very high, which may have led to weakening of structures in low-lying and vulnerable areas. In this case, we are still examining whether poor maintenance, construction defects, or natural causes triggered the collapse."The national capital received heavy rainfall through the night, causing waterlogging in several areas, traffic snarls, and reports of minor wall collapses and tree falls from across the city.Police said a case is being registered under appropriate sections of law, and an investigation will be taken up. "We will look into the structural condition of the wall, ownership, and any negligence involved. Statements of witnesses and survivors will be recorded," the officer said.

# Rajya Sabha adjourned for day amid demands for discussion on SIR



The Rajya Sabha proceedings were adjourned for the day on Wednesday amid continued din by the Opposition on the issue of Special Intensive Revision (SIR) of electoral rolls in Bihar.The House was earlier adjourned till 2 pm soon after tabling of papers and obituary reference at 11 am.When the House reassembled at 2 pm, Opposition MPs were on their feet once again, demanding a discussion of the electoral rolls revision exercise that is underway in Bihar.Amid the din, Finance Minister Nirmala Sitharaman tabled the Demands for Grants for Manipur for 2025-26.Chair Bubaneswar Kalita then called for The Carriage of Goods by Sea Bill 2025 to be taken up, even as Opposition MPs insisted that a discussion be held on the SIR issue first.The bill, which was already passed by the Lok Sabha, was approved by voice vote in the Upper House amid the din.Opposition MPs meanwhile continued raising slogans. Several Trinamool Congress MPs trooped into the Well of the House followed by MPs from Congress and other parties.TMC's Mamata Thakur and AAP's Sanjay Singh were meanwhile seen trying to climb the Chairman's podium.As Opposition MPs continued to protest, the Chair adjourned the House for the day.Earlier when the House met at 11 am, after the obituary reference and laying of papers, Deputy Chairman Harivansh announced that he had received 35 notices from members under Rule 267 and rejected them as they did not meet the rule's requirement."In view of the observation made yesterday, since none of the notices are in adherence to the requirement of the rule as initiated in the past, I am not admitting any of the notices," Harivansh said.The Deputy Chairman urged the Opposition to allow the House to function so that members could raise their concerns during Zero Hour."I have clearly explained. Many members came to me and said that we have the right to raise our issues during Zero Hour. Allow them to raise their questions during Zero Hour," he said.However, the Opposition members were up on their feet in protest, leading to adjournment of the House by the Chair till 2 pm.

# Impractical, financially unviable: Maneka Gandhi slams SC order on stray dogs



Animal rights activist and former Union minister Maneka Gandhi on Monday strongly criticised the Supreme Court's order on stray dogs in Delhi-NCR, calling the directive "impractical", "financially unviable" and "potentially harmful" to the region's ecological balance.The apex court, terming the stray dog menace "extremely grim", ordered the Delhi government and civic bodies to start picking up strays from all localities and keep them in shelters, warning of strict action against anyone obstructing the drive.Gandhi said that the scale of the task makes it "unworkable".“You have three lakh dogs in Delhi. To get them all off the roads, you'll have to make 3,000 pounds, each with drainage, water, a shed, a kitchen, and a watchman. That will cost about Rs 15,000 crore. Does Delhi have Rs 15,000 crore for this?” she told PTI.The former Union minister said that feeding the impounded dogs would require another Rs 5 crore a week, which she warned could spark a public backlash.She also questioned the legality of the ruling, pointing out that a different Supreme Court bench had passed a "balanced judgment" on the same issue just a month earlier.“Now, after one month, a two-member bench gives another judgment which says 'sabko pakdo' (pick up all). Which judgment is valid? Obviously, the first one, because that's a settled judgment," Gandhi said.The BJP leader warned that removing stray dogs could create new problems. “Within 48 hours, three lakh dogs will come from Ghaziabad, Faridabad because there's food here in Delhi. And once you remove the dogs, monkeys will come on the ground...I've seen this happen at my own house. In Paris in the 1880s, when they removed dogs and cats, the city was overrun with rats,” she said, calling dogs "rodent control animals".She also cautioned that the order could trigger street clashes.“To get them into pounds, you will have a pitched battle with feeders in every street because they will beat you up and make the dogs run away. Why are we destabilising Delhi?” Gandhi said.The Delhi government has indicated it will follow the court's order, with Chief Minister Rekha Gupta saying the stray dog menace has assumed gigantic proportion and assuring that the government will soon come up with a policy and implement the order in a planned manner.Delhi Development Minister Kapil Mishra said the move will "free the city from the fear of rabies and stray animals".

# Pakistanis Strong Enough To Get Back 6 Rivers: Bilawal Bhutto Threatens India After Munir

After Pakistan's Army Chief Asim Munir, a prominent politician from Islamabad has now issued a threat to India over the suspension of the decades-old Indus Water Treaty.Speaking at an event, Pakistan People's Party Chief Bilawal Bhutto has asked the Pakistanis to unite against Prime Minister Narendra Modi's "aggression". "The actions of the Indian government, under the leadership of Narendra Modi, have caused great damage to Pakistan. It is necessary that we, as a united people, stand together against PM Modi and these aggressions," NDTV quoted the foreign minister as saying on Monday."You people (Pakistanis) are strong enough for war to get back all six rivers. If India continues on




this path, it leaves us with no choice except to consider all options, including the possibility of war, to protect our national interests," Bhutto said at the event organised by the Culture Department of the government of Sindh.India launched Operation Sindoor on May 7, following the April 22 terrorist attack in Pahalgam and hit nine terror infrastructure sites in the Pakistan-occupied-Kashmir and Pakistan. New Delhi successfully countered Islamabad's attack, causing a lot of damage."We did not start the war. But if you think of carrying out an attack like Sindoor, then know that the people of every province of Pakistan are ready to fight you - and this is a war that you will definitely lose. We won't bow down," Bhutto stated.His remarks come a day after Asim Munir warned India of "nuclear war" if his country faces an existential threat in future. "We are a nuclear nation, if we think we are going down, we'll take half the world down with us," Field Marshal Asim Munir said at a dinner hosted by businessman Adnan Asad in Tampa in the US.Nuclear sabre-rattling is Pakistan's stock-in-trade. The international community can draw its own conclusions on the irresponsibility inherent in such remarks, which also reinforce the well-held doubts about the integrity of nuclear command and control in a state where the military is hand-in-glove with terrorist groups," the statement from the MEA read.

# No Gas, No Water: Pakistan Blocks Basic Amenities For Indian Diplomats In Islamabad

India and Pakistan's relationship has been strained since the April 22 Pahalgam terrorist attack in which 26 people were killed. A news report now claims that in response to its military setbacks and other political developments, Pakistan is now engaging in what is being called "petty retaliation" against Indian diplomats and their families in Islamabad, according to a report in Economic Times.Gas Supply: Gas supply to the Indian High Commission has been intentionally cut off, and local vendors have been instructed not to sell gas cylinders to Indian personnel.Water Supply: Vendors have been prohibited from supplying mineral water and clean drinking water to the High Commission, forcing staff to rely on unsafe tap water.Newspaper Delivery: Newspaper suppliers have been ordered to stop delivering publications to the mission, which is seen as an attempt to restrict the flow of information to the staff.The report links these actions to recent events, including India's suspension of the Indus Water Treaty and the "Operation Sindoor" military operation. These developments, along with the 2019 Pulwama attack and subsequent Balakot airstrikes, have reportedly caused new tensions and brought high-level bilateral discussions to a halt. The article concludes that these acts are a continuation of a long-standing Pakistani policy of using unconventional pressure tactics instead of direct negotiations.Meanwhile, Pakistan Army Chief Asim Munir has warned India of "nuclear war" if his country faces an existential threat in future, ThePrint reported."We are a nuclear nation, if we think we are going down, we'll take half the world down with us," Field Marshal Asim Munir said at a dinner hosted by businessman Adnan Asad in Tampa in the US.Munir also threatened India of destroying dams if it constructs on the Indus water channels. "We will wait for India to build a dam, and when it does so, phir 10 missile sey faarigh kar dengey [we will destroy it with 10 missiles]...The Indus River is not the Indians' family property. Humein missilon ki kami nahin hai, al-hamdulillah [we have no shortage of missiles, Praise be to God]," Munir reportedly stated.

# 'Cruel And Short-Sighted': Rahul Gandhi Slam Supreme Court's Stray Dog Removal Order

On August 11, a Bench comprising Justices JB Pardiwala and R Mahadevan directed the Delhi government, Municipal Corporation of Delhi (MCD), and New Delhi Municipal Council (NDMC) to promptly begin removing stray dogs from all areas and, if necessary, establish a dedicated task force to carry out this operation.Congress leader Rahul Gandhi strongly criticised the Supreme Court's order, describing it as a "regressive move that undermines decades of humane and science-based policies." In a statement on X, Gandhi condemned the blanket removal of



stray dogs as "cruel, short-sighted, and lacking compassion." He advocated for solutions centered on sterilisation, vaccination, the establishment of shelters, and community involvement to maintain public safety without causing harm to animals.Gandhi emphasized, "The Supreme Court's directive to remove all stray dogs from Delhi-NCR reverses years of compassionate, evidence-backed approaches. These vulnerable creatures are not problems to be eliminated. Through shelters, sterilisation, vaccination, and community care, we can ensure safety on our streets without cruelty. Blanket removals are inhumane and betray our compassion. It is possible to protect public safety while upholding animal welfare."

# Chennai Airport Emergency As Cargo Flight Lands With Engine Ablaze

A cargo aircraft arriving in Chennai from Kuala Lumpur experienced an engine fire while landing on Tuesday. The blaze, which broke out in the plane's fourth engine, was swiftly contained after touchdown. Officials confirmed that no crew members were injured, and the cause of the incident is now under investigation.According to sources cited by PTI, the fire occurred just as the inbound international cargo flight was completing its landing approach. Emergency crews promptly responded, ensuring the flames were extinguished without harm to anyone on board.This event follows a similar episode in March when a FedEx cargo aircraft was forced into an emergency landing at Newark Liberty International Airport after flames erupted from one of its engines minutes after takeoff.The Boeing 767-3S2F had departed around 8 a.m., but shortly thereafter, its right engine caught fire. Dramatic footage captured the plane's urgent return to the runway, flames trailing from its wing as ground crews prepared to extinguish the fire. The aircraft landed safely at 8:07 a.m., and all three people on board escaped injury, according to the Port Authority




of New York and New Jersey.FedEx and aviation authorities later confirmed the incident was triggered by a bird strike during takeoff. A FedEx spokesperson told The New York Post, "FedEx Flight 3609 from Newark to Indianapolis experienced a bird strike during takeoff. Our crew declared an emergency and returned safely to Newark. We are thankful for the quick actions of our crew and first responders."LiveATC audio from the flight revealed the tense moments in the cockpit. One pilot reported, "Right engine shut down for a possible bird strike. We need to return back to the airport." Another voice later described seeing what looked like the plane's "engine fall off the right wing," NBC News reported.

# Why Is Trump Really Upset With India? PM Modi's 35-Minute Call


India and the United States' relationship has been heading downhill in the last few months. The previously warm relations between these two democracies have hit a new low after US President Donald Trump imposed a 50% tariff on Indian exports. This move has prompted Prime Minister Narendra Modi to explore alliances in the east.A Bloomberg report sheds light on a key phone call that may have influenced the current state of affairs. Weeks after Trump announced a ceasefire between India and Pakistan, he had a 35-minute conversation with Modi.Following this incident, officials believe Trump's attitude towards India shifted. He began criticising India publicly, using terms like 'dead economy' and 'obnoxious trade barriers'. This culminated in the hefty tariff on Indian exports and a pause in trade negotiations, according to the report.Seven months ago, when Trump commenced his second term in office, he aimed to foster strong ties with his 'dear friend' Modi. Despite India's eagerness to initiate trade talks with the US, discussions have stalled. Modi remains firm against opening India's dairy and agriculture sectors to US demands.An Indian official revealed that negotiators underestimated the influence of the US




farm lobby, midwestern senators, and dairy cooperatives. They also lacked a backup plan for quick resolution if Trump escalated tensions. Despite these challenges, India is open to negotiations without retaliation but remains steadfast in protecting its national interests.Modi has stated firmly, "India will never compromise on the interests of its farmers, dairy farmers, and fishermen. And I am fully aware that I may have to pay a very heavy price personally, but I am prepared for it." His commitment underscores India's resolve not to capitulate under pressure.He described the 50% duty on India as a "big blow" to Moscow, noting that India is one of Russia's largest oil buyers. Trump's comments were made during a press conference at the White House.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







# కేఎల్ రాహుల్, సిరాజ్‌కు నో ఛాన్స్.. ఆసియాకప్ బరిలోకి దిగే భారత జట్టు ఇదే!




ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను సమం చేసుకున్న టీమిండియా.. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటుంది. 30 రోజుల తర్వాత ఆసియా కప్ 2025 బరిలోకి దిగనుంది. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా ఈ టోర్నీ ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగే మ్యాచ్‌తో భారత తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో టీమిండియా తలపడనుంది. వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ 2026 జరగనుండటంతో ఆసియాకప్ 2025ను టీ20 ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం భారత ఆటగాళ్లు విశ్రాంతిలో ఉన్నా.. సెలెక్టర్లు జట్టు ఎంపికపై ఫోకస్ పెట్టారు. ఆగస్ట్ 20న ఆసియా కప్ బరిలోకి దిగే భారత జట్టును సెలెక్టర్లు ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఆటగాళ్ల ఫిట్‌నెస్‌కు సంబంధించిన నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ) నుంచి క్లియరెన్స్ రావాల్సి ఉంది. అది రాగానే అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలెక్షన్ కమిటీ జట్టును ప్రకటించనుంది. ఆసియా కప్ 2025 బరిలోకి దిగే జట్టులో పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదని తెలుస్తోంది.ఎ

**బరిలో జస్‌ప్రీత్ బుమ్రా..**

వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఆసియాకప్ 2025కు జస్‌ప్రీత్ బుమ్రా దూరంగా ఉంటాడని ప్రచారం జరిగింది. కానీ ప్రముఖ వార్త సంస్థ పీటీఐ రిపోర్ట్ ప్రకారం జస్‌ప్రీత్ బుమ్రా ఆసియా కప్ బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఆసియా కప్‌లో బుమ్రా ఆడితే.. వెస్టిండీస్‌తో జరిగే తొలి టెస్ట్‌కు దూరంగా ఉండనున్నాడు. అక్టోబర్ 2-6 మధ్య అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ జరగనుంది.

**కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్‌కు నిరాశే..**

టీమిండియా టీ20 టీమ్‌లో పెద్దగా మార్పులు జరిగే అవకాశం లేదు. టాపార్డర్‌లో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా బరిలోకి దిగనున్నారు. ఇంగ్లండ్ పర్యటనలో అదరగొట్టిన శుభ్‌మన్ గిల్.. ఒక్కడే జట్టులోకి రీఎంట్రి ఇచ్చే అవకాశం ఉంది. ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చి టాప్ స్కోరర్‌గా నిలిచిన సాయి సుదర్శన్‌కు కూడా నిరాశే ఎదురవ్వనుంది.ఇప్పటికే అంతర్జాతీయ స్థాయిలో తిలక్ వర్మ, అభిషేక్ శర్మ నిరూపించుకున్నారు. పైగా అభిషేక్ శర్మ నెంబర్ వన్ టీ20 బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలోనే సాయి సుదర్శన్‌కు నిరాశే ఎదురవ్వనుంది. వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా సంజూ శాంసన్ సత్తా చాటడంతో వన్డేల్లో కీపర్‌గా కొనసాగుతున్న కేఎల్ రాహుల్‌కు కూడా చోటు దక్కే అవకాశాలు లేవు. బ్యాకప్ కీపర్‌గా ధ్రువ్ జురెల్, జితేష్ శర్మలో ఒకరికి చోటు దక్కనుంది.

**శివమ్ దూబేకు చోటు..**

పేస్ ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్యా, శివమ్ దూబేలు ఎంపికవ్వనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి గాయపడటంతో దూబేకు పోటీలేకుండా పోయింది. స్పిన్ ఆల్‌రౌండర్లుగా అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ బరిలోకి దిగనున్నారు. గత టీ20 సిరీస్‌లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించిన అక్షర్ పటేల్.. ఆసియాకప్‌లో మాత్రం సాధారణ ఆటగాడిగానే ఆడనున్నాడు. శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు దక్కనున్నాయి. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ఆడనున్నారు.

**సిరాజ్‌కు నో ఛాన్స్..**

ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చిన మహమ్మద్ సిరాజ్‌కు ఆసియాకప్ నుంచి విశ్రాంతి ఇవ్వనున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా ఆడనుండటంతో పాటు వెస్టిండీస్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్ నేపథ్యంలో సిరాజ్‌ను దూరంగా ఉంచనున్నారు. రెండో పేసర్‌గా అర్ష్‌దీప్ సింగ్ ఆడనుండగా.. మూడో పేసర్‌గా ప్రసిధ్ కృష్ణ బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. ఐపీఎల్‌లో మెరుగైన ప్రదర్శన చేయడంతో అతనివైపు సెలెక్టర్లు మొగ్గు **చూపవచ్చు. అయితే అతనికి హర్షిత్ రాణా నుంచి గట్టి పోటీ ఉంది.**

**ఆసియా కప్ బరిలోకి దిగే భారత జట్టు:**

సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా/ ప్రసిధ్ కృష్ణ, హార్దిక్ పాండ్యా, జితేష్ శర్మ/ధ్రువ్ జురెల్

# వార్ 2లో అవే హైలెట్.. పూనకాలు గ్యారెంటీ!



టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ తొలిసారి హిందీలో నటిస్తున్న చిత్రం వార్ 2. ఇందులో తొలిసారి విలన్ గా నటిస్తున్నారు. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా నటిస్తూ ఉండగా.. కియారా అద్వానీ ఆయనకు జోడిగా ఎంపికయింది. ఆదిత్య చోప్రా యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ పై భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ డైరెక్టర్ అయాన్ ముఖర్జీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే. వార్ మూవీకి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమా ఆగస్టు 14వ తేదీన అటు రజనీకాంత్ 'కూలీ' సినిమాకి పోటీగా విడుదల కాబోతోంది.ఇకపోతే కూలీ సినిమాతో పోల్చుకుంటే.. వార్ 2 చిత్రానికి పెద్దగా హైప్ లేకపోయినా.. ఇప్పుడు ఆ హైప్ క్రియేట్ చేసే ప్రయత్నం చేస్తున్నారు నిర్మాతలు. అందులో భాగంగానే తాజాగా ఈ సినిమాపై వస్తున్న వార్తలు అభిమానులను సంతోషపరుస్తున్నాయి. ముఖ్యంగా ఎన్టీఆర్ అభిమానుల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు. అసలు విషయంలోకి వెళ్తే.. ఈ సినిమాలో ఎన్టీఆర్ నటిస్తున్నప్పటికీ ఆయన పాత్ర సినిమా స్టార్ట్ అయిన 30 నిమిషాల తర్వాత ఉంటుంది అని కామెంట్లు చేసి అభిమానులను హర్ట్ చేసిన విషయం తెలిసిందే. కానీ ఇప్పుడు సౌత్ ఆడియన్స్ ని కూడా దృష్టిలో పెట్టుకొని ఈ సినిమాను డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఈ సినిమాకు సంబంధించిన హైలెట్స్ అంటూ ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.వార్ 2 హైలెట్స్ విషయానికి వస్తే.. సినిమా స్టార్ట్ అయిన 18వ నిమిషంలోనే ఎన్టీఆర్ ఎంట్రీ ఉంటుందట. ప్రీ ఇంటర్వెల్ బ్యాంగ్ కి వచ్చేసరికి ఎన్టీఆర్ అభిమానులకు గూస్ బంప్స్ వచ్చేస్తాయని.. పూనకాలు రావడం గ్యారెంటీ అని సమాచారం. పైగా ఫస్ట్ హాఫ్ మొత్తం ఎన్టీఆర్ హైలెట్ గా నిలవనున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు సెకండ్ హాఫ్ లో ఎన్టీఆర్ , హృతిక్ రోషన్ మధ్య వచ్చే సన్నివేశాలు ఆకట్టుకుంటాయని , క్లైమాక్స్ అదిరిపోయింది అని సమాచారం. మొత్తానికైతే వార్ 2 చిత్రంలో ఎన్టీఆర్ ను తొక్కేస్తారేమో అని బాధపడ్డ అభిమానులకు ఇది మరింత కిక్ ఇచ్చే అంశమని చెప్పవచ్చు. వార్ 2 చిత్రానికి సంబంధించిన హైలెట్స్ ఇప్పుడు ఈ సినిమాపై అంచనాలు పెంచేసింది.దీనికి తోడు ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కూడా సినిమాపై హైప్ క్రియేట్ చేయడానికి ప్రధాన కారణంగా నిలిచింది అని చెప్పవచ్చు. ముఖ్యంగా హృతిక్ రోషన్ తెలుగు ఆడియన్స్ ను ఆకాశానికి ఎత్తేయడం.. తారక్ తనకు తమ్ముడి లాంటి వాడు అని, తారక్ తో మళ్ళీ సినిమా చేయకపోయినా ఆయన చేసే బిర్యాని తింటూ జీవితం గడిపేస్తానని చెప్పడం కూడా అభిమానులకు ఆనందాన్ని కలిగించింది. పైగా వీరిద్దరూ కూడా ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డారు అనే విషయాలను కూడా ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్లో చెప్పుకొచ్చారు. మరి ఫస్ట్ రివ్యూ అంటూ హైప్ పెంచేసిన చిత్ర బృందం ఇప్పుడు ఈ సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకుంటుందో అని అందరూ ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.

# టిల్లు స్క్వేర్.. ముందు ఫిక్స్ అయ్యే అలా చేశా..!



ఒకే హీరోయిన్ రెండు వెర్షన్ లా చూడాల్సి వస్తే అది అనుపమ పరమేశ్వరన్ అనేలా చేసుకుంది అమ్మడు. అఆ, ప్రేమమ్ సినిమాలతో తెలుగు తెరకు పరిచయమైన అనుపమ తెలుగులో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. యువ హీరోల నుంచి టైర్ 2 హీరోల దాకా అనుపమ జత కడుతూ వచ్చింది. అమ్మడు ఇచ్చిన పాత్రలకు న్యాయం చేస్తూ మెప్పిస్తూ వచ్చింది. ఐతే ఎందుకో అమ్మడు ఆశించిన స్థాయి పాపులారిటీ తెచ్చుకోలేదు. అంతకుముందు అనుపమ గ్లామర్ షోకి దూరంగా మంచి రోల్స్ చేస్తూ వచ్చింది.ఐతే స్లిం అయ్యాక అనుపమ పూర్తిగా మారిపోయింది. ఆమె గ్లామర్ షోతో ఫోటో షూట్స్ చేయడమే కాదు టిల్లు స్క్వేర్ లో తన లిప్ లాక్, స్కిన్ షోతో షాక్ ఇచ్చింది. టిల్లు స్క్వేర్ లో అనుపమని అలా చూసిన వాళ్లు షాక్ అయ్యారు. ఐతే టిల్లు స్క్వేర్ సినిమా గురించి తన మనసులో ఉన్న మాటని బయట పెట్టింది అనుపమ పరమేశ్వరన్. నా ఫ్యాన్స్ కి ఆ రోల్ నచ్చలేదని తెలుసు. నేను కూడా ఆ సినిమా చేయడానికి చాలా టైం తీసుకున్నా.. చెయ్యాలా వద్దా అని ఆలోచించా.. కానీ చేసినా తప్పేముంది అనిపించింది.ఐతే డెసిషన్ తీసుకున్నా కూడా అలా చేయడం కాస్త కష్టమైంది. అందుకే ఆ సినిమాలో 100 శాతం కాన్ ఫిడెంట్ గా చేయలేదని అంటుంది అనుపమ. సినిమాలోనే కాదు ప్రమోషన్స్ లో కూడా అలాంటి డ్రస్సులు వేసుకోవడం కంఫర్ట్ అనిపించలేదు. ఐతే దాన్ని ఒక ఛాలెంజ్ లా తీసుకుని చేశా అన్నది అనుపమ. ఆ రోల్ చేస్తే ఏమనుకుంటారా అన్న డౌట్ ఉంది. సినిమాలో ఆ రోల్ చాలా స్ట్రాంగ్ అని భావించే చేశానని అన్నది అనుపమ.టిల్లు స్క్వేర్ రిలీజ్ అయ్యాక హీరోకి ఈక్వల్ గా ఉందని అన్నారు. అందుకే అలాంటి పాత్రలు వదుకోదల్చుకోలేదని అన్నది అనుపమ. ఐతే సినిమా చేయడానికి ఫిక్స్ అయినప్పుడే విమర్శలకు తాను రెడీ అయ్యానని చెప్పుకొచ్చింది అమ్మడు. మొత్తానికి అనుపమ పరమేశ్వరన్ టిల్లు స్క్వేర్ పై తనకున్న ఒపీనియన్ ని బయట పెట్టింది. ఇదే కాదు హీరోయిన్ ఏదైనా మాట్లాడితే ఆమెకు యాటిట్యూడ్ అంటారని తనకు జరిగిన మిగతా ఎక్స్ పీరియన్స్ లను కూడా బయట పెట్టింది అనుపమ.ప్రస్తుతం అనుపమ పరమేశ్వరన్ పరదా సినిమా చేసింది. ఆ సినిమా ఆగష్టు 22న రిలీజ్ అవుతుంది. ప్రవీణ్ కండ్రేగుల డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాతో అనుపమ మళ్లీ కంబ్యాక్ ఇవ్వాలని చూస్తుంది.

# సోషల్ మీడియాపై స్టార్ హీరోయిన్ తీవ్ర వ్యాఖ్యలు

బాలీవుడ్ హీరోయిన్ సోనాక్షి సిన్హా త్వరలో తెలుగు ప్రేక్షకుల ముందుకు 'జటాధర' సినిమాతో రాబోతుంది. కెరీర్ ఆరంభం నుంచి ఈమె తెలుగులో నటించాలని అనుకుంటున్నప్పటికీ కుదరలేదు, ఎట్టకేలకు ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయింది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను ఇదే ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇటీవల విడుదలైన టీజర్‌కి మంచి స్పందన వచ్చింది. సుధీర్ బాబు ఈ సినిమాతో కమర్షియల్‌గా బిగ్ హిట్‌ను కొట్టే అవకాశాలు ఉన్నాయి అనేది యూనిట్ సభ్యుల నమ్మకం. అంతే కాకుండా ఈ సినిమాకు సోనాక్షి సిన్హా అదనపు ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు.ఈ ఏడాదిలో ఇప్పటికే సోనాక్షి నటించిన 'నికితా రాయ్' విడుదలైంది. ఆ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. సోనాక్షి సిన్హా కెరీర్ ఆరంభం నుంచి కూడా ట్రోల్స్ ఎదుర్కొంటూ ఉంది. కొన్ని సార్లు ఆమెను ఫిజికల్‌గా కొందరు విమర్శించిన సందర్భాలు ఉన్నాయి. కొన్ని సార్లు ఆమె నటన గురించి విమర్శలు చేసిన వారు ఉన్నారు. ఇన్ని రకాలుగా విమర్శలు చేసినా కూడా ఆమె మాత్రం పెద్దగా పట్టించుకోదు. సోషల్ మీడియాను ఆమె తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉంటుంది. తన వ్యక్తిగత విషయాలను, తన భర్తతో ఉన్న ఫోటోలను షేర్ చేయడం కోసం ఇన్‌స్టాగ్రామ్‌ను వినియోగించే సోనాక్షి సిన్హా అంతకు మించి ఎక్కువగా ఇన్‌స్టాను వినియోగించను అని చెప్పుకొచ్చింది. తాజాగా సోషల్ మీడియా గురించి ఆమె షాకింగ్ వ్యాఖ్యలు చేసింది.సోషల్ మీడియాలో కొందరు చేసే కామెంట్స్ అత్యంత జుగుప్సాకరంగా ఉంటాయని అంది. అందులో కొందరు చేసే విషపూరిత ప్రచారం పట్ల ఎన్నో సార్లు ఆవేదన వ్యక్తం చేసినట్లు చెప్పుకొచ్చింది. ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ వంటి సోషల్ మీడియాతో పోల్చితే తాను యూట్యూబ్ కి ఎక్కువగా పరిమితం అవుతాను అంది. ఇతర సోషల్ మీడియా ప్లాట్ ఫామ్స్‌తో పోల్చితే యూట్యూబ్ లో నెగిటివిటీ అంతగా ఉండదని, అక్కడ సమయాన్ని వ్యచ్చించడం ద్వారా తెలియని విషయాలు తెలుస్తాయని కూడా చెప్పుకొచ్చింది. అంతే కాకుండా యూట్యూబ్ లో విషపూరిత కామెంట్స్ తక్కువగా ఉంటాయని, నెగిటివిటీ నుంచి దూరంగా ఉండాలి అంటే ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ కి దూరంగా ఉండాలి అంటూ సోనాక్షి సిన్హా సూచించింది.సోనాక్షి సిన్హా ఇండస్ట్రీలో 2010లో దబాంగ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కన్నడ స్టార్ శత్రఘ్న సిన్హా కూతురు అయిన కారణంగా సోనాక్షికి బాలీవుడ్‌లో ఎంట్రీ ఈజీగా దక్కింది. తక్కువ సమయంలోనే ఈ అమ్మడు ఎక్కువ సినిమాలు చేసింది. మొదటి సినిమానే బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ తో చేయడం వల్ల ఈ అమ్మడికి వరుసగా ఆఫర్లు వచ్చాయి. పైగా దబాంగ్ సినిమా సూపర్ హిట్ గా నిలవడం ద్వారా టాప్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో దాదాపు అందరు స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు దక్కించుకుంది. యంగ్ హీరోలతో ఈమె చేసిన చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్నాయి. దాదాపు దశాబ్ద కాలం పాటు స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేసింది. ఈమధ్య పెళ్లి కావడంతో కాస్త స్లో అయినట్లు అనిపిస్తుంది. రాబోయే రోజుల్లో సోనాక్షి మరింత బిజీ కావాలని ప్రయత్నాలు చేస్తుంది.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM